

# సూర్య

www.suryaa.com

మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

బుధవారం 15 అక్టోబరు 2025 పేజీలు 8


## బెస్ట్ అవలేబుల్ పాఠశాలల విద్యార్థుల సంక్షేమానికి ప్రత్యేక చర్యలు

**- రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక - ప్రణాళిక, ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క**




**నారాయణపేట జిల్లా ప్రతినిధి సూర్యన్యూస్:** బెస్ట్ అవలేబుల్ పాఠశాలలలో చదువుతున్న విద్యార్థుల సంక్షేమం కోసం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక – ప్రణాళిక, ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క అన్నారు. మంగళవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర సాంఘిక సంక్షేమ, గిరిజన సంక్షేమ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఇతర ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగల సంక్షేమ శాఖల అధికారులతో బెస్ట్ అవలేబుల్ పాఠశాలలలో చదివే షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్ తెగల విద్యార్థుల సంక్షేమంపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో బెస్ట్ అవలేబుల్ పాఠశాలల పథకం కింద ఎంపిక చేసిన పాఠశాలలో చదివే షెడ్యూల్డ్ కులములు, షెడ్యూల్ తెగలకు చెందిన విద్యార్థుల సంక్షేమంపై ఆయా జిల్లాల కలెక్టర్లు నిరంతరం పర్యవేక్షించాలని, విద్యార్థులకు అందిస్తున్న బోధన, ఆరోగ్యం, మెనూ ప్రకారం భోజనం, ఇతర మౌలిక వసతుల అమలు తీరును పాఠశాలలను సందర్శించి పరిశీలించాలని తెలిపారు. ఎంపికైన ప్రతి విద్యార్థి పాఠశాలలో ఉండాలని, సమస్యల పరిష్కారంపై ఆయా పాఠశాలల యాజమాన్యాలతో చర్చించి తగు చర్యలు తీసుకోవాలన్నారు. విద్యా సంవత్సరంలో విద్యార్థులకు ఎలాంటి ఆటంకం లేకుండా విద్యాబోధన కొనసాగించాలని సూచించారువీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అధికారులతో మాట్లాడుతూ జిల్లాలోని బెస్ట్ అవలేబుల్ పాఠశాలలలో విద్య అభ్యసిస్తున్న విద్యార్థుల సంక్షేమంపై సంబంధిత శాఖల అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. విద్యా బోధన, విద్యార్థుల ఆరోగ్యంపై నిరంతరం పర్యవేక్షించాలని, ఆయా పాఠశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్, ట్రైనీ కలెక్టర్ ప్రణయ్ కుమార్ ఎస్సీ కార్పొరేషన్ ఈడీ అబ్దుల్ ఖలీల్, డిపిఆర్ ఓ రషీద్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం సహాయం నిధి చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి



**ధరూర్ సూర్య న్యూస్:** జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు ధరూర్ మండల పరిధిలోని వివిధ గ్రామాలకు సంబంధించిన లబ్ధిదారులకు సీఎం సహాయ నిధికి నమోదు చేసుకున్న వారికి సీఎం సహాయం నిధి ద్వారా మంజూరైన చెక్కులను ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేశారు.యు. నర్సమ్మ భర్త యు. పెద్ద నర్సింహులు కు (చికిత్స) నిమిత్తం 60000 రూపాయల చెక్కును.సందుల జయమ్మ (చికిత్స) నిమిత్తం 60000 రూపాయల చెక్కును.అయ్యపొల్ల ముదన్న (చికిత్స) నిమిత్తం 30000 రూపాయల చెక్కును. మాస్టర్ రాజేష్ (చికిత్స) నిమిత్తం 31000 రూపాయల చెక్కును.నారయణమ్మ (చికిత్స) నిమిత్తం 28000 రూపాయల చెక్కును.వెంకట్ రెడ్డి (చికిత్స) నిమిత్తం 23000 రూపాయల చెక్కును. రాము(చికిత్స) నిమిత్తం 21000 రూపాయల చెక్కును. బి.అంజమ్మ(చికిత్స) నిమిత్తం 20000 రూపాయల చెక్కును.టీ. సుజాత (చికిత్స) నిమిత్తం 16000 రూపాయల చెక్కును.కే . భీమన్న (చికిత్స) నిమ్మిత్తం 16000 రూపాయల చెక్కును. కే . నర్సమ్మ (చికిత్స) నిమిత్తం 13000 రూపాయల చెక్కును. కే.శంకరమ్మ భర్త కే. కురుమన్న కు (చికిత్స) నిమిత్తం 12000 రూపాయల చెక్కును.హరిజన మారెప్ప (చికిత్స) నిమిత్తం 8500 రూపాయల చెక్కును. బి .గోవిందమ్మ భర్త బి . ఆంజనేయులు కు (చికిత్స) నిమిత్తం 7000 రూపాయల చెక్కును.స్వప్న భర్త వెంకటేశ్వర్లు (చికిత్స) నిమిత్తం 5000 రూపాయల చెక్కును. నర్సింహులు తండ్రి హనుమంత్ కు (చికిత్స) నిమిత్తం 5000 రూపాయల చెక్కును అందించారు. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కురవ హనుమంతు, జిల్లా సీనియర్ నాయకులు జి.వేణుగోపాల్, మాజీ సర్పంచులు రఘువర్ధన్ రెడ్డి వీరన్న గౌడ్, శివారెడ్డి, నాయకులు ప్రభాకర్ గౌడ్ శ్రీరాములు, రంగస్వామి ,పవన్ రెడ్డి, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఏసీబీకి చిక్కిన విద్యుత్‌శాఖ లైన్ మెన్



**వంగూరు సూర్యన్యూస్:** మండలంలో విద్యుత్‌శాఖ ఏఈ ఏసీబీకి చిక్కిన ఘటన చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్లితే నాగర్ కర్నూల్ జిల్లా వంగూరు మండలం మాచినోని పల్లి గ్రామానికి చెందిన రైతు తన పొలంలో ట్రాన్స్ ఫార్మర్ ఏర్పాటు చేసేందుకు దరఖాస్తు చేసుకోవడంతో ట్రాన్స్ ఫార్మర్ మంజూరు అయింది. ఆ ట్రాన్స్ ఫార్మర్‌ని ఇవ్వాలంటే లైన్‌మెన్ నాగేందర్ 20వేలు లంచం డిమాండ్ చేయగా 15వేలు ఇస్తానని ఒప్పందం చేసుకుని రైతు ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. మంగళవారం రైతు లైన్‌మేన్‌కు డబ్బులు ఇస్తుండగా మహబూబ్‌నగర్ అవినీతి నిరోధక శాఖ డిఎస్పి బాలకృష్ణ సారధ్యంలో సిబ్బంది లైన్‌మేన్‌ను అదుపులోకి తీసుకున్నారు. రైతు ఫిర్యాదు మేరకు లైన్ మేన్ పై కేసు నమోదు చేసి బుధవారం కోర్టులో ప్రవేశపెట్టనున్నట్టు డీఎస్పీ బాలకృష్ణ తెలిపారు.

## కపాస్ కిసాన్ మొబైల్ యాప్‌పై రైతులకు అవగాహన కల్పించాలి

**- జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్**



**నారాయణపేట జిల్లా ప్రతినిధి సూర్యన్యూస్:** పత్తి కొనుగోళ్లకు సంబంధించి సీసీఐ కొత్తగా తీసుకువచ్చిన కపాస్ కిసాన్‌యాప్ గురించి జిల్లా రైతులకు అవగాహన కల్పించాలని కలెక్టర్ సిక్తా పట్నాయక్ అధికారులకు సూచించారు. వ్యవసాయ మార్కెటింగ్ శాఖకు సంబంధించి వరి ధాన్యం, పత్తి కొనుగోళ్ల మద్దతు ధరలను తెలిపే గోడ ప్రతులను మంగళవారం జిల్లా కలెక్టర్ కలెక్టరేట్‌లోని తనఛాంబర్‌లో విడుదల చేశారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పత్తి కొనుగోళ్లలో కొత్త యాప్ విధానాన్ని అమలు చేయడం ద్వారా మిల్లుల

మిగతా 2లో

## రాహుల్ గాంధీని ప్రధానిని చెయ్యడమే లక్ష్యంగా కార్యకర్తలు పనిచేయాలి

- **సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణలో సుపరిపాలన**
- **హరియన మాజీ సీఎం నారాయణస్వామి**
- **డిసిసి అధ్యక్షుని ఎంపిక విషయంలో అధిష్టాన నిర్ణయమే శిరోధార్యం**
- **వనపర్తి నియోజకవర్గానికి రూ : 450 కోట్ల బాకీ పడ్డ నాయకుడే నేడు బాకీ కార్డు పట్టుకొని తిరగడం సిగ్గుచేటు**
- **ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి**



**వనపర్తి ప్రతినిధి సూర్యన్యూస్:** 2029 పార్లమెంటు ఎన్నికల్లో దేశ ప్రధానిగా రాహుల్ గాంధీని చేయడమే ప్రధాన లక్ష్యంగా కార్యకర్తలు పనిచేయాలని ఏఐసిసి పరిశీలకుడు హర్యానా మాజీ ముఖ్యమంత్రి నారాయణస్వామి వనపర్తి జిల్లా కాంగ్రెస్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుని ఎంపికలో వనపర్తి జిల్లాకు అబ్జర్వర్లు నియమింపబడ్డ వ్యక్తుల నిర్ణయానికి కట్టుబడి అధ్యక్షుడు ఎవరిని ఎన్నుకున్న తాము కలిసికట్టుగా పని చేయనున్నట్లు వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు మంగళవారం వనపర్తి పట్టణంలోని దాక్ష లక్ష్మయ్య ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన సంఘతాన్ శ్రీజన్ అభియాన్ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాండిచ్చేరి మాజీ ముఖ్యమంత్రివర్యులు ఏఐసీసీ అబ్జర్వర్ నారాయణస్వామి, మాజీ ఎమ్మెల్సీ అలీఖాన్, బొజ్జ సంధ్యారెడ్డి, కోటేశ్వరరావు, రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి తో పాటు స్థానిక నాయకులు పాల్గొన్నారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో రేవంత్ రెడ్డి సారథ్యంలో ఎంతో చక్కటి పరిపాలన చేస్తుందని పేర్కొన్నారు భారత్ జూడోయాత్రలో రాహుల్ గాంధీ చేపట్టిన పాదయాత్ర ఫలితంగానే మేమెంత మాకెంత అనే నినాదంతో బిసి, ఎస్సి రిజర్వేషన్లను కాంగ్రెస్ పార్టీ సమర్థవంతంగా అమలుపరచుతుందని ఎమ్మెల్యే తెలిపారు డిసిసి కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడి ఎన్నిక ప్రజాస్వామ్యంగా ఉండాలని ఇందుకు సంబంధించి క్షేత్రస్థాయిలో ఉన్న పరిస్థితులను పరిగణంలోకి తీసుకొని సమర్థవంతుడైనటువంటి డిసిసి అధ్యక్షుని ఎన్నుకునేందుకు నేడు మానిలు మాజీ ముఖ్యమంత్రి నారాయణస్వామినికాంగ్రెస్ పార్టీ నియమించడం గర్వించదగ్గ విషయమని ఎమ్మెల్యే తెలిపారు సముద్రం లాంటి కాంగ్రెస్ పార్టీలో చిన్న చిన్న తగాదాలు ఉండడం సహజమేనని మనందరం వీటిని పరిగణలోకి తీసుకోకుండా రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అవ్వడమే విజన్‌గా ముందుకెళ్లాలని అందుకోసం అందరం కలిసికట్టుగా పనిచేయాల్సి

మిగతా 2లో

## కపాస్ కిసాన్ మొబైల్ యాప్‌పై రైతులకు అవగాహన కల్పించాలి

(మొదటి పేజీ తరువాయి)

వద్ద పత్తి రైతులు నిరీక్షించే పరిస్థితి ఉండదని తెలిపారు. కపాస్ కిసాన్ యాప్‌లో స్లాట్ బుక్ చేసుకున్న రైతులు వారంరోజులలోపు ఎప్పుడైనాపత్తిని మిల్లులకు తీసుకెళ్ళి విక్రయించుకోవచ్చని ఆమె చెప్పారు. జిల్లాలో ఈసారి రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా వరి ధాన్యం, పత్తి కొనుగోళ్లు చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను, మార్కెట్ చైర్మన్ శివారెడ్డి, జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి బాలామణి, సివిల్ సప్లై డీ.ఎం. సైదులు, డీ.ఎస్.వో బాల్ రాజ్, మార్కెట్ కమిటీ కార్యదర్శి భారతి, సూపర్ వైజర్ లక్ష్మణ్ పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి ఫోటోగ్రఫీ, షార్ట్ ఫిల్మ్, విద్యార్థులకు వ్యాసరచన పోటీలకు ఆహ్వానం : జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్

**నారాయణపేట జిల్లా ప్రతినిధి సూర్యన్యూస్:** అక్టోబర్ 21 పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా జిల్లా పరిధిలో గల ఔత్సహిక ఫోటోగ్రాఫర్లకు ఫోటోగ్రఫీ,షార్ట్ ఫిల్మ్ కు సంబంధించి, విద్యా ర్థులకు వ్యాస రచన పోటీలు పోలీసు శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్పి డాక్టర్ జి.వినీత్ ఒకప్రకటన లో తెలిపారు. పోలీస్ ఫ్లాగ్ డే సందర్భంగా పోలీస్ అమర వీరుల ప్రాణత్యాగాలను స్మరి స్తూ ఈనెల 21న వారోత్స వాలు నిర్వహించబడు తాయని అన్నారు.ఈ పోటీ లకు విద్యార్థులతో పాటు, యువత ఔత్సాహిక ఫోటో గ్రాఫర్లు ఉత్సహంగ పాల్గొనా లని కోరారు. ఇందులో భాగం గా పోలీసుల త్యాగాలు, పోలీసు విధుల్లో ప్రతిభను తెలిపే విధంగా ఉండే ఇటీవల కాలంలో తీసిన (3) ఫోటోలు,తక్కువ నిడివి (3 నిమిషాలు) గల షార్ట్ ఫిలిమ్స్ తీసి రాష్ట్రస్థాయి పోటీల కోసం ఈనెల 25వ తేదీలోపు జిల్లా పోలీస్ కార్యాలయంలో సంబంధిత షార్ట్ ఫిల్మ్ లోడ్ చేసిన పెన్ డ్రైవ్, 10 %ఇ% 8 సైజ్ ఫోటోలను పోలీస్ పిఆర్వోకు అందజేయాలని సూచించారు.

## సమాజ అభివృద్ధిలో విద్యార్థులు భాగస్వాములు కావాలి - ఉపకులపతి ఆచార్య జి ఎన్ శ్రీనివాస్



**మహబూబ్ నగర్ పియూ సూర్య న్యూస్ :** పాలమూరు యూనివర్సిటీలో గత వారం రోజులుగా ఎన్ ఎస్ ఎస్ 1 మరియు 8యూనిట్ -ల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఏడు రోజుల ప్రత్యేక శిబిరం ముగింపు వేడుకలు మంగళవారం స్పోర్ట్స్ కాంప్లెక్స్ లో నిర్వహించారు .ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా ఉపకులపతి ఆచార్య జి ఎన్ శ్రీనివాస్ హాజరై మాట్లాడుతూ ,సమాజ అభివృద్ధిలో విద్యార్థులు భాగస్వాములు కావాలని, ప్రార్థించే పెదవుల కన్నా సహాయం చేసే చేతులు మిన్న అని, జాతీయ సేవా పథకం ద్వారా సమాజంలో ఎలా మెలగాలో తెలుస్తుందని అన్నారు.యూనివర్సిటీలో అన్ని ప్రాంతాలలో క్లీన్ అండ్ గ్రీన్ ప్రోగ్రాం నిర్వహించడం గొప్ప విషయమని, జాతీయ సేవా పథకం ద్వారా విద్యార్థులలో మనోధైర్యము, ఆత్మవిశ్వాసం పెరుగుతుందని అన్నారు. రిజిస్ట్రార్ ఆచార్యపూస రమేష్ బాబు మాట్లాడుతూ,ఏదైనా ఒక మంచి పని ఒక్కరితోనే మొదలవుతుందని, అది సమాజం మొత్తం వ్యాప్తి చెందుతుందని, కాన్వొకేషన్ కు ముందు ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ తమ పాత్ర పోషించడం చాలా ఆనందదాయకమని అన్నారు.కార్యక్రమంలో అకాడమిక్ ఆడిట్ సెల్ డైరెక్టర్ డా చంద్ర కిరణ్ ,ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త డాక్టర్ ప్రవీణ ,ప్రోగ్రాం అధికార డాక్టర్ ఎస్ రవికుమార్, డాక్టర్ జ్ఞానేశ్వర్ ,ఎస్ఎస్ వాలంటీర్స్ పాల్గొన్నారు.

## రాహుల్ గాంధీని ప్రధానిని చెయ్యడమే లక్ష్యంగా కార్యకర్తలు పనిచేయాలి

(మొదటి పేజీ తరువాయి)

వస్తుందని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు వనపర్తి నియోజకవర్గంలో రానున్న ఎన్నికల్లో నవంబర్ 30 కంటే ముందు కాంగ్రెస్ పార్టీలో ఉన్న కాంగ్రెస్ వాదులకు మాత్రమే బీఫాంలో లభిస్తాయని అందుకు స్థానిక ఎమ్మెల్యేగా తాను రాష్ట్ర ప్రణాళిక బోర్డు వైస్ చైర్మన్ చిన్నారెడ్డి కలిసికట్టుగా పనిచేసే ప్రతిఒక్కరికి బీఫాంలో అందించి గెలిపించుకుంటామని ఆయన అన్నారు అక్షింతల పార్టీ అయిన బిజెపి ప్రజలను మోసం చేస్తుందని జీఎస్టీని తగ్గించామని చెప్పేవాళ్ళు గత ఎనిమిది సంవత్సరాలుగా దోచుకున్న డబ్బును ప్రజలందకు పెంచాలని ఆయన అన్నారు కొందరు వ్యక్తులు వనపర్తి నియోజకవర్గంలో బాకీ కార్డులు పట్టుకుని తిరుగుతున్నారని వనపర్తి నియోజకవర్గ ప్రజలకు 450 కోట్ల రూపాయలు బాకీ పడ్డ నాయకులు నేడు బాకీ కార్డులు పట్టుకొని తిరగడం సిగ్గుచేటునే ఆయన అన్నారు రానున్న ఎన్నికల్లో ఎన్నిక ఏదైనా కాంగ్రెస్ పార్టీలో ఘన విజయం సాధించేలాగా అందరం కలిసికట్టుగా పని చేయాలని ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు నాయకులకు సూచించారు కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ వనపర్తి వ్యవసాయ మార్కెట్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, పెబ్బేరు వ్యవసాయ మార్కెట్ యార్డ్ అధ్యక్షురాలు ప్రమోదిని రెడ్డి, డిసిసిబి అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి, గ్రంథాలయాల చైర్మన్ గోవర్ధన్ సాగర్, పీసీసీ సభ్యులు శంకర్ ప్రసాద్, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వాకిటి ఆదిత్య, మహిళా అధ్యక్షురాలు శైలతా రెడ్డి, కాంగ్రెస్ పార్టీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, అన్ని మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎంపీపీలు మాజీ జెడ్పిటిసిలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## పోషకాలు కలిగిన ఆహారంతోనే ఆరోగ్యం : సిడబ్ల్యూవో రాజేశ్వరి



**కల్వకుర్తి సూర్య న్యూస్:** గర్భిణీలకు, చిన్నారులకు పోషకాలు కలిగిన ఆహారం తప్పనిసరిగా ఇవ్వాలని, పోషకాహారంతోనే ఆరోగ్యమని సిడబ్ల్యూఓ రాజేశ్వరి అన్నారు. పోషక మాసంలో భాగంగా పోషణ్ అభియాన్ కార్యక్రమానికి మంగళవారం కల్వకుర్తి పట్టణంలోని సుభాష్ నగర్ అంగన్వాడి కేంద్రంలో సిడిపిఓ భాగ్యమ్మతో కలిసి ఆమె సందర్శించారు, ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన అన్న ప్రాసన కార్యక్రమంలో చిన్నారులకు ఆమె అన్న ప్రాసన చేశారు, ఆరు నెలలు నిండిన చిన్నారులకు తప్పనిసరిగా అన్న ప్రాసన చేయించాలని అంగన్వాడీటీచర్లకు సూచించారు, పోషఖాహారంతోనే పిల్లల ఎదుగుదల ఉంటుందని తగు సూచనలు చేశారు, ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ విజ్ఞాన్, వెంకట్, సూపర్వైజర్లు రషీదా, వనజ, జ్యోతి, అంగన్వాడి టీచర్ అలివేలు, అంగన్వాడి సిబ్బంది తదితరులు ఉన్నారు.

## వెన్నచర్లలో రైతులకు ఉచిత వేరుశనగ విత్తనాల పంపిణీ

**- మార్కెట్ కమిటీ చైర్మన్ దండు నరసింహ**

**- రైతులు వాణిజ్య పంటలను పండించాలి : ఏఈఓ శిరీష**



**పెద్దకొత్తపల్లి. సూర్యన్యూస్:** నేషనల్ మిషన్ ఆన్ ఎడిబుల్ ఆయిల్స్ పథకంలో భాగంగా రైతులకు మేలు చేకూర్చే కార్యక్రమంగా వెన్నచర్ల గ్రామంలోని రైతు వేదిక వద్ద సోమవారం వేరుశనగ విత్తనాలను 100 శాతం సబ్సిడీతో పంపిణీ చేశారు.అడవితల్లి ఫార్మర్ కో ఆపరేటివ్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పెద్దకొత్తపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ దండు నరసింహ పాల్గొని రైతులకు విత్తనాలు అందజేశారు. ప్రభుత్వ ప్రోత్సాహంతో రైతులు నూనెగింజల పంటల సాగులో ముందుకు రావాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి శిరీష, మండల వ్యవసాయ విస్తరణ అధికారులు, ప్రజాప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు. మొత్తం 1200 క్వింటాళ్ల వేరుశనగ విత్తనాలు పంపిణీ చేయగా, ఈరోజు 50 మంది రైతులకు 50 క్వింటాళ్లు అందజేశారు.

## ఎస్పీని కలిసిన పబ్లిక్ ప్రాసిక్యూటర్లు



**నారాయణపేట జిల్లా ప్రతినిధి సూర్య న్యూస్ :** నారాయణపేట జిల్లా జిల్లా నూతన ఎస్పీ డాక్టర్ వినీత్ ను మంగళవారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో పబ్లిక్ ప్రాసి క్యూటర్లు ఆకుల బాలప్ప, మేనశ్రీ, ప్రభాకర్ లు మర్యాదపూర్వకంగా కలిసి శాలువా తో సన్మానించి, పూల మొక్క అందించి శు భాకాంక్షలు తెలి పారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ శాఖ న్యాయ వ్యవస్థ మధ్య సత్సంబంధాలు కొనసాగి, కేసులు త్వరితగతిన పరి ష్కారం కావడంలో సమన్వ యం కీలకమని అన్నారు. కేసులు త్వరగా పరిష్కారం అయ్యే విధంగా చూడాలని ఎస్పీ తెలిపారు. న్యాయ వ్యవస్థలో పీపీలు ముఖ్యమై న పాత్ర పోషిస్తున్నారని, వారితో సమన్వయాన్ని మరింత బలోపేతం చేస్తామ ని ఎస్పీ పేర్కొన్నారు.

## ఇండియన్ ఓపెన్ అథ్లెటిక్స్ కు సాంకేతిక అధికారిగా ఎంపిక



**అచ్చంపేట. సూర్య న్యూస్ :** వరంగల్ జిల్లా జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో ఈనెల 16వ తేదీ నుండి 18వ తేదీ వరకు నిర్వహించబోయే ఇండియన్ ఓపెన్ అండర్ 23 అథ్లెటిక్స్ ఛాంపియన్ షిప్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం పదర మండల కేంద్రానికి చెందిన సీనియర్ క్రీడాకారుడు ఎద్మ శ్రీను యాదవ్ సాంకేతిక అధికారిగా ఎంపిక అయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి సాంకేతిక అధికారిగా బాధ్యతలు అప్పజెప్పనా తెలంగాణ రాష్ట్ర అథ్లెటిక్స్ అసోసియేషన్ కార్యదర్శి సారంగపాణి, టెక్నికల్ కమిటీ సభ్యులకు ధన్యవాదాలు తెలియజేశారు.జాతీయ స్థాయి పోటీలకు సాంకేతిక అధికారిగా ఎన్నిక కావడం పట్ల సీనియర్ క్రీడాకారులు,గ్రామస్థులు, అసోసియేషన్ సభ్యులు తదితరులు తమ హర్షం వ్యక్తం చేశారు.

## ఎస్పీని సన్మానించిన బిజెపి జిల్లా లీగల్ సెల్ నాయకులు



**నారాయణపేట జిల్లా ప్రతినిధి సూర్య న్యూస్ :** నారాయణపేట జిల్లా నూతన ఎస్పీ డాక్టర్ జి.వినీ త్‌ను మంగళవారం నారాయ ణపేట జిల్లా బిజెపి లీగల్ సెల్ నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు. లీగల్ సెల్ జిల్లా కన్వీనర్ నందునామాజీ ఎస్పి శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో జిల్లా లీగల్ సెల్ నాయకులు మదన్, భరత్ కుమార్ పాల్గొన్నారు.

## తొందరపడి తక్కువ ధరకు అమ్మవద్దు, సిసిఐ కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తాం

**- మార్కెట్ కమిటీ చైర్మన్ శివారెడ్డి**



**నారాయణపేట జిల్లా ప్రతినిధి సూర్య న్యూస్:** తొందరపడి పత్తి రైతులు పత్తి అమ్మి నష్టపోవద్దని నారాయణపేట మార్కెట్ కమిటీ చైర్మన్ ఆర్ సదా శివారెడ్డి రైతులకు సూచించారు. మంగ ళవారం ఉట్కూర్ మండలం తిప్రాస్ పల్లి వద్ద ఉన్న కాటన్ మిల్లును మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కొనంగేరి హన్మంతు,మార్కెట్ కమిటీ సభ్యుడు శరణప్ప,మార్కెట్ సూపర్ వైజర్ లక్ష్మన్ తో కలిసి పరిశీలించారు.పత్తి బాగున్నప్పటికీ వ్యాపారులు మంచి ధర ఇవ్వడం లేదని అన్నారు.రైతులు తొందరపడి పత్తి అమ్మవద్దని అన్నారు. రైతుల దగ్గర మాట్లాడి త్వరలోనే సి సి ఐ కొనుగోలు కేంద్రాలు ప్రభుత్వం ప్రారంభం చేస్తుందని మద్దతు ధర వస్తుందని తెలిపారు. తొందరపడి తక్కువ ధరకు అమ్ముకోవద్దని తూకం సరిగ్గా చూసుకొని విక్రయించాలని సూచించారు.

## గుడి నిర్మాణానికి ఆర్థిక సహాయం అందజేసిన సుమలత ఆనంద్ ప్రసాద్



**బాలానగర్ సూర్య :** బలమైన భక్తి,గొప్ప బలం వినయ పూర్వకమైన స్వభావానికి హనుమంతుడు ప్రసిద్ధని హనుమంతుడు రాముని పట్ల చూపిన అచంచలమైన భక్తిని ఆయన గొప్పతనాన్ని తెలియజేస్తుందని హేమా జిపూర్ గ్రామస్తులు మాడుగుల సుమలత ఆనంద్ ప్రసాద్ అన్నారు. బాలానగర్ మండలంలోని హేమాజిపూర్ గ్రామం లింగారము హనుమాన్ గుడి నిర్మాణనికి లక్ష ఒక్క వేయి రూపాయలు గ్రామస్తులు మాడుగుల సుమలత ఆనంద్ ప్రసాద్ అందజేశారు, కార్యక్రమంలో రామలింగం జనార్ధనరెడ్డి, నవీన్, శ్రీశైలం, రమేష్, జంగయ్య, గోపాలరెడ్డి, యాదిరెడ్డి, నాయకులు తదితరులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్రంలో గురుకులాలు విద్యార్థులకు శాపంగా మారాయి ఎమ్మార్పీఎస్ మాజీ జిల్లా అధ్యక్షుడు రాజ మాదిగ



**ఐజ సూర్య న్యూస్ :** రోజు రోజు గురుకుల పాఠశాల లో విద్యార్థుల ప్రణాల కు రక్షణ లేకుండా పోతుంది. చదువు కొని తమ జీవితాన్ని బంగారు భవిష్యత్తు గా మార్చుకోవడం కోసం వెళ్ళితే చివరికి వారికి భవిష్యత్తే లేకుండా పోతుంది, కాబట్టి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈ గురుకులాలపై ప్రత్యేక దృష్టి సారించాలి, విద్యార్థుల పై ఎలాంటి ఒత్తిడి, వేదింపులకు తావు లేకుండా తగు చర్యలు తీసుకువాలి గద్వాల జిల్లా మల్దకల్ మండలం కు చెందిన ప్రియాంక మృతి పై పూర్తి స్థాయిలో విచారణ జరిపించాలి. అందుకు కారణమైన వారి ని కఠినంగా శిక్షించాలి. అలాగే కడుపు కోతకు గురైన ప్రియాంక కుటుంబాన్ని ప్రభుత్వ పరంగా ఆదుకోవాలి. వారికీ ప్రభుత్వ పరంగా 5లక్షల రూపాయలు ఎక్స్ గ్రేసీయాతో పాటు 3ఎకరాల ప్రభుత్వ భూమిని ఇవ్వాలి అని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ప్రియాంక మృతి కి గల కారణాల పై తక్షణమే స్పందించి భవిష్యత్తులో ఏ తల్లిదండ్రుల కు కడుపు కోత మిగల్చ కుండా తగు చర్యలు తీసుకోవాలి అని రాజు మాదిగ ఐజ ఎమ్మార్పీఎస్ జిల్లా మాజీ అధ్యక్షులు, ఎంఎస్పి జిల్లా కన్వీనర్ అన్నారు.

## నేడే 69వ ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా స్థాయి పాఠశాలల కబడ్డీ టోర్నమెంట్ కమ్ సెలెక్షన్స్

**ధరూర్ సూర్య న్యూస్:** మండల కేంద్రంలో ఉమ్మడి జిల్లా స్థాయి 14 సం,,ల లోపు బాలబాలికల కబడ్డీ టోర్నమెంట్ కమ్ సెలక్షన్స్ ను నేడు జిల్లా పరిషత్ పాఠశాల గ్రౌండ్స్ జోగులాంబ గద్వాల్ జిల్లాలో నందు నిర్వహిస్తున్నట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం ప్రతాప్ రెడ్డి జోగులాంబ గద్వాల జిల్లా ఎస్జిఎఫ్ఐ సెక్రెటరీ టి శ్రీనివాసులు తెలియజేశారు. కావున ఉమ్మడి జిల్లా( మహబూబ్నగర్, నాగర్ కర్నూల్, నారాయణపేట, వనపర్తి, గద్వాల్ జిల్లాల)ల సెలక్షన్ టీం లను నేడు ఉదయం 10 గంటలకు హాజరు కావాల్సిందిగా తెలిపారు. టవర్నమెంట్లో పాల్గొనడానికి వచ్చే విద్యార్థులు నాలుగు పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు, బర్త్ సర్టిఫికెట్, బోనఫైడ్ సర్టిఫికెట్, ఆధార్ కార్డ్ తీసుకురావాల్సిందిగా జోనల్ టోర్నమెంట్ కన్వీనర్ వీ. శ్రీనివాసులు తెలియజేశారు.

## ఘనంగా ముగిసిన భాగవత సప్తాహ కార్యక్రమం



**మల్దకల్ సూర్య న్యూస్:** ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ స్వయంభూ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి కొలువైన మల్దకల్ గ్రామంలో శ్రీశేష దాసుల క్షేత్రంలో వారం రోజులపాటు భాగవత పురాణ సప్తాహ కార్యక్రమాన్ని మంగళవారం ఘనంగా ముగింపు నిర్వహించారు. గద్వాల మండలం పరుమాల గ్రామానికి చెందిన సురేంద్ర చారి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో రాయచూరు పట్టణానికి చెందిన ప్రముఖ పండితులు ప్రవచనకర్త బజ్జి జయ తీర్థ చారి ఆధ్వర్యంలో భాగవత సప్తాహ, పురాణ ప్రవచన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భాగవత పురాణ ఇతిహాసాలు మానవాళికి దారి చూపుతాయని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలని తెలిపారు. అనంతరం ఆయనను సురేంద్ర చారి కుటుంబ సభ్యులు ఘనంగా సన్మానించారు. అలాగే ఈ కార్యక్రమానికి హాజరైన పండిత దంపతులను స్వామి వారి శేష వస్త్రంతో పట్వారి అరవింద్ రావు సన్మానించారు. ఈ కార్యక్రమంలో పండితులు పాల్గొనగా అక్షయ చారి పట్వారి అరవిందరావు మధుసూదనాచారి శశాంకదాస్ రమేష్ రవి చంద్రశేఖర రావు అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## పశువులకు గాలికుంట టీకాలు వేయించండి.
## పశు వైద్యాధికారి వెంకట్ నారాయణ.

**ఉండవల్లి సూర్య న్యూస్ :** పశువులకు రోగనిరోధ శక్తి పెంపొందించేందుకు తప్పనిసరిగా గాలి కుంట టీకాలు వేయించాలని అసిస్టెంట్ పశువైద్యాధికారి వెంకట్ నారాయణ అన్నారు. అల్లంపూర్ నియోజకవర్గం లోని ఇటిక్యాల మండలం యాక్తాపూర్ గ్రామంలో స్థానిక ఎమ్మెల్యే విజేడు చేతుల మీదుగా బుధవారం నాడు టీకా కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లు వారు తెలిపారు. రైతులందరూ ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని వారు సూచించారు. నవంబర్ 14వ తేదీ వరకు ప్రతి గ్రామంలోని ప్రతి పశువులకు ఈ టీకా వేయించాలనే వారు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర గవర్నమెంట్ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా పశుసంవర్ధక శాఖ అధికారులు సిబ్బంది రైతులు పాల్గొంటున్నట్లు తెలిపారు.

# కళాకారుల ఆటపాటా..



**మల్దకల్ సూర్య న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్ ఆదేశాల మేరకు జిల్లా పౌర సంబంధాల శాఖ అధికారి ఆధ్వర్యంలో మల్దకల్ మండలం పెద్దపల్లి గ్రామంలో మంగళవారం తెలంగాణ సాంస్కృతిక సారధి ఉద్యోగులు గ్రామ ప్రజలకు, పెద్దలకు, రైతులకు.. పరిసరాల పరిశుభ్రత... సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు.. మన పరిసరాలు ఇంటి చుట్టు ఆరుబయట పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రజలకు తమ ఆటపాట మాటలతో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సారధి ఉద్యోగులు రాహుల్, ప్రసాద్, కేశవులు, హజ్రత్, స్వామి,భూపతి అవగాహన కల్పించారు.

# ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపులో పేదలకు అన్యాయం

**- రాజకీయ అండదండలతో ఉన్నవారికే ఇందిరమ్మ ఇండ్లు**

**- ఎన్.హెచ్.పీ.ఎస్. జిల్లా చైర్మన్ గొంగళ్ళ రంజిత్ కుమార్**



**గద్వాలటౌన్ మేజర్న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపులో నిజమైన అర్హులకు అన్యాయం జరిగిందని ఈ అవకతవకలతో నిజమైన అర్హులు నష్టపోతున్నారని నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ళ రంజిత్ కుమార్ ఆరోపించారు. నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గడచిన పదేళ్లుగా ఇల్లు లేని పేదలు ఎన్నో ఆశలతో ఎదురు చూస్తున్నప్పటికీ, ప్రస్తుత కేటాయింపుల్లో జరిగిన పంపిణీలో రాష్ట్ర ప్రభుత్వం నిజమైన అర్హులకు తీవ్ర అన్యాయం చేసిందన్నారు. ఒక్కొక్క గ్రామానికి అవసరమైన సంఖ్యలో ఇళ్లు కేటాయించకుండా కొద్ది మొత్తంలో రాజకీయ అండదండలతో ఉన్నవారికి మాత్రమే లబ్ధిదారుల పేర్లు ప్రకటించారని, జాబితాలను గోప్యంగా ఉంచి పారదర్శకత లేకుండా వ్యవహరించారని, కొందరికి ఇప్పటికే ఆస్తులు, ఇళ్లు ఉన్నప్పటికీ వారికే మరోసారి ఇళ్లు మంజూరు కావడం వంటి అవకతవకలు జరిగాయని విమర్శించారు. ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపుల్లో స్థానిక రాజకీయ పార్టీ నాయకులు,అధికారులు నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. అలాంటి వారిపై తక్షణమే విచారణ జరిపి చర్యలు తీసుకోవాలన్నారు. నిజమైన లబ్ధిదారుల పేర్ల జాబితాలను అన్ని గ్రామపంచాయతీల్లో ప్రజలకు అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేశారు. నిజమైన అర్హులకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఇందిరమ్మ ఇళ్ల జాబితాలో అవసరమైన సవరణలు తక్షణమే చేయకపోతే పెద్ద ఎత్తున మరో పోరాటాలు సిద్ధమవుతామని స్పష్టం చేశారు. నడిగడ్డ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో ఆయా గ్రామాల్లో నిజమైన అర్హులుగా ఉన్నవారి వివరాలను సేకరించి అట్టి జాబితాను జిల్లా కలెక్టర్ కు అందజేసి ఇందిరమ్మ ఇండ్లు మంజూరుకై కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా నాయకులు వెంకట్రాములు, మల్దకల్ మండల అధ్యక్షుడు విష్ణు, శాంతన్న,కృష్ణ,చిన్న రాముడు, స్వామి తదితరులు పాల్గొన్నారు.

# ప్రాణాలు పోతున్నా పాలకులకు పట్టదా



**రాజోలి సూర్య న్యూస్:** రాజోలి మండల కేంద్రం శివారు నుండి శాంతినగర్ వరకు రోడ్డు వేయాలనికె వి పి ఎస్ ఆధ్వర్యంలో జరిగిన రాస్తారోకో నిర్వహించారు రాజోలి మండల కేంద్రము నుండి కోయిల్ దిన్నె వరకు నిర్మించవలసిన రహదారి రాజోలి పొలిమెరవరకు మాత్రమే అయింది మిగిలిన రహదారి మొత్తం మోకాళ్ల లోతూ గుంతలు పడ్డాయి ఈ రహదారిపై ప్రయాణం దిన దిన గండంగా వాహనదారులు ప్రయాణం కొనసాగిస్తున్నారు. ప్రజల ప్రాణాలు పోతున్న పాలకులకు పట్టడం లేదని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి ఏ వెంకటస్వామి కెవిపిఎస్ జిల్లా అధ్యక్షుడు పరంజ్యోతి జిల్లా ప్రధాన కార్యదర్శి జి రాజు అన్నారు. మంగళవారం రాజోలి పోలిమేర నుండి శాంతినగర్ వరకు రోడ్డు వేయాలని కెవిపిఎస్ మండల అధ్యక్షుడు ఆర్ .విజయకుమార్ సుమారు 300వందల మందితో రాస్తారోకో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి ఏ వెంకటస్వామి కెవిపిఎస్ జిల్లా అధ్యక్షుడు పరంజ్యోతి జిల్లా కార్యదర్శి రాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోడ్డు మరమ్మతులు చేయకపోవడంతో వాహనదారులు ప్రమాదాలకు గురై కాళ్లు చేతులు విరిగి ప్రాణాలు పోతున్న పాలకులు అధికారులు పట్టించుకోవడంలేదని విమర్శించారు. మూడు కిలోమీటర్ల పరిధికి ప్రయాణం 30 నిమిషాలు పడుతుందని గర్భిణీ స్త్రీలు వృద్ధులు స్కూల్ విద్యార్థులు ప్రయాణం చేయడానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు ఎమర్జెన్సీ కాలంలో 108అంబులెన్సు రావడానికి కూడా చాలా సమయం పడుతుంది అని అన్నారు. రాత్రి వేళల్లో ఇసుక మాఫియాకు చెందిన టిప్పర్లు తిరగడం వల్ల రోడ్డు మొత్తం అధ్వానంగా తయారైందని అన్నారు. కమిషన్ల కోసం కక్కుర్తి పడే నాయకులు కమిషన్లు వచ్చే పనులకు జీవోలు తెస్తూ రెండు మండలాల మధ్య ఉన్న రోడ్డు మరమ్మతులు చేయడంలో నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారని విమర్శించారు. నియోజకవర్గం ఎమ్మెల్యే ఎమ్మెల్సీ అధికార కాంగ్రెస్ పార్టీ నాయకులు జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకొని రెండు రోజులలోపు రోడ్డుకు మరమ్మతులు చేయాలని లేనియెడల పెద్ద ఎత్తున ప్రజలను సమీకరించి మళ్లీ ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఇందిరమ్మ రాజ్యం ప్రజా పాలన అంటే రోడ్డు వేయకపోవడమా ప్రజల సమస్యలు పరిష్కరించకపోవడమా అని ప్రశ్నించారు. అంతకుముందు వడ్డేపల్లి రాజోలి మండలాల ఎస్సై లు వచ్చి నాయకులతో మాట్లాడి సమస్య పరిష్కారం కోసం ప్రయత్నం చేస్తామని రాస్తారోకో విరమించాలని కోరారు పోలీసులకు నాయకులకు మధ్య వాదపవాదాలు జరిగాయి. రాజోలి వడ్డేపల్లి మండలాల తాసిల్దార్లు రాస్తారోకో దగ్గరకు వచ్చి రెండు రోజులలోపు మొరం వేయిస్తామని హామీ ఇచ్చారు .ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ రాజోలి మండల అధ్యక్షుడు ఆర్ విజయ్ కుమార్ రాజోలి గ్రామ ఉపసర్పంచ్ ఎం గోపాల్ తెలంగాణ ఉద్యమకారుడు గోపాల్ రెడ్డి మున్నా మహేశ్వర్ రెడ్డి జయన్న గోకారి కార్పెంటర్ రాజు సుందరాజు రవి మహేష్ సురేష్ శీను బుచ్చన్న తదితరులు పాల్గొన్నారు.

## సిపిఆర్పై విద్యార్థులకు అవగాహన



**గోపాలపేట సూర్య :** గోపాలపేట మండల కేంద్రంలోని జెడ్ పి హెచ్ ఎస్ ఉన్నత పాఠశాలలో సిపిఆర్ పై విద్యార్థులకు మండల వైద్యాధికారి డాక్టర్ కృష్ణకుమారి ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు గుండె కొట్టుకోవడం ఆగిపోయినప్పుడు ప్రాణాలను కాపాడేందుకు చేసే అత్యవసర ప్రక్రియ సిపిఆర్ అని వివరించారు ప్రస్తుత పరిస్థితుల్లో గుండెపోటుతో ప్రజలు ఎక్కువగా ఎదుర్కొంటున్నారని తెలిపారు చిన్న పెద్ద అనే తేడా లేకుండా ఎలాంటి జబ్బులు లేకుండా ఆరోగ్యంగా ఉన్నవారు సైతం గుండెపోటు బారిన పడుతున్నారని తెలిపారు అకస్మాత్తుగా హార్ట్ ఎటాక్ తో కుప్పకూలిపోతున్నారు చికిత్స అందించడం ఏమాత్రం ఆలస్యమైనా ప్రాణాలు కోల్పోయే పరిస్థితి ఉన్నది తెలిపారు అందువల్ల సి పి ఆర్ చేయడం వల్ల కొంతమేరకు ఉపయోగ ఉంటుందని దానిపై విద్యార్థులకు అవగాహన ఉండాలని అన్నారు బాధితులు పక్కన మోకాల్లో మీద కూర్చోవాలి ఆ వ్యక్తి రొమ్ము మధ్య ఎముక కింద భాగంలో ఒక చేతి మీద ఒక చెయ్యి పెట్టి వేళ్ళ మధ్య వేళ్ళను పెట్టి మన శరీరం బరువు మొత్తం పడేలా పైకి లెక్కబెడుతూ నిమిషానికి 100 నుండి 120 సార్లు చాతి మీద ఒత్తాలి ప్రతిసారి 2-2.5 అంగుళాలు లోపలికి లేక ఛాతిలో మూడోవంతు లోపలికి వెళ్లి వచ్చేలా నొక్కాలి పక్కటి ఎముకల మీద బలం పడితే విరిగిపోతాయని గుర్తు పెట్టుకోవాలని కొన్నిసార్లు సరిగ్గా సిపిఆర్ చేసినప్పటికీ ఆ ఎముకలు విరిగే అవకాశం ఉంటుంది అయినా కంగారు పడకుండా ప్రాణాలు నిలిస్తే చాలు అవి విరిగినసులువుగానే అత్తుకుంటాయని సూచించారు అదేవిధంగా ఎయిర్ వే పెటన్స్ పద్ధతితో ప్రయత్నించాలని సాధారణంగా పడుకొని ఉన్నప్పుడు ఆ వ్యక్తి నాలుక వెనుకకు పడిపోవడం వల్ల గాలి ద్వారా మూసుకుపోయే ప్రమాదం ఉంది గాలి వెళ్లే ద్వారం పూర్తిగా తెరిచి ఉండటానికి ఆ వ్యక్తి తలను వెనక్కి అని దవడ పైకి లేపి ఉంచాలి. దానితో గాలి ద్వారా తెరసి ఉండటం వల్ల కొంతవరకు గాలి ఊపిరితిత్తుల్లోకి వెళ్తుంది శ్వాస ఆడేలా చూడటం చేయాలి బాధితుడికి ఊపిరి అందించడానికి ఆక్సిజన్ మాస్క్ వెంటనే అందుబాటులో ఉండకపోవచ్చు అప్పుడు సన్నటి రుమాల లేక ఏదైనా క్లాత్ అడ్డంగా పెట్టుకుని గాలి అందించవచ్చు నోరు పూర్తిగా నోటితో ముస్తూ ముక్కును వేళ్ళతో లేదా చెంపతో మూసి గాలి ద్వారం తెరిచి ఉండేలా తలను పట్టుకొని ఆ వ్యక్తి ఛాతి పైకి లేచేలా పూర్తిగా ఒక సెకను గాలిని ఊదాలి ప్రతి 30 కంప్రెషన్స్ కు రెండుసార్లు గాలి అందిస్తూ సిపి ఆర్ ను కొనసాగించాలి ఇలా చేయడం చాలా అలసట కలిగిస్తుంది అందుకే రెండు నిమిషాలకు ఒకసారి మరోసారి సాయం తీసుకునే ప్రయత్నం చేయాలి కాసేపటి తర్వాత గుండె కొట్టుకోవడం మొదలైంది లేదా అని మెడ పక్కన వేళ్ళు పెట్టి పల్స్ చూడాలి గుండె కొట్టుకోవడం మొదలై ఊపిరి తీసుకునే వరకు ఇది కొనసాగించాలి అప్పటికీ బాధితుడు స్పృహ లోకి రాకపోతేప ఒక పక్కకు తిప్పి పడుకోబెట్టి ఉంచాలి అని వివరించారు ఈ కార్యక్రమంలో డాక్టర్ చాదుపాషా సూపర్వైజర్ లు హెచ్ఎం ఏఎన్ఎంలు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రం లో ట్రాఫిక్ సిగ్నల్ ఏర్పాటు గురించి పరిశీలించిన జిల్లా ఎస్పీ



**నాగర్ కర్నూల్ ,సూర్య న్యూస్:** నాగర్ కర్నూల్ కేంద్రంలో ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటు గురించి శ్రీపురం చౌరస్తా మరియు బస్టాండ్ ఏరియా ను జిల్లా అడిషనల్ ఎస్పీ వెంకటేశ్వర్లు తో పాటు ట్రాఫిక్ సిగ్నల్ ఏర్పాటు చేసే టీం తో కలిసి మంగళవారం పరిశీలించారు జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ ఐపీఎస్ , నాగర్ కర్నూల్ జిల్లాలో ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ట్రాఫిక్ లో పురోగతి సాధించడానికి ట్రాఫిక్ సిగ్నల్స్ హైదరాబాద్ తరహాలో ఏర్పాటు చేపిస్తామని జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ వెంకటేశ్వర్లు ట్రాఫిక్ ఎస్ఐ కళ్యాణ్ మరియు నాగర్ కర్నూల్ ఎస్సై గోవర్ధన్ పాల్గొన్నారు.

## వేరుశనగ విత్తనాలను సద్వినియోగం చేసుకోవాలి

### - జిల్లా వ్యవసాయ అధికారి యశ్వంత్ రావు



**తెలకపల్లి సూర్య న్యూస్ :** ప్రభుత్వం అందిస్తున్న వేరుశెనగ విత్తనాలను రైతులు సద్వినియోగం చేసుకో వాలని జిల్లా వ్యవసా య అధికారి యశ్వంతరావు అన్నారు, మంగళవారం పెద్దూరు గ్రామ రైతు వేదికలో నిర్వహించిన రైతునేస్తం కార్యక్రమంలో భాగంగా పాల్గొన్నారు, రైతులకు నేషనల్ మిషన్ ఆన్ ఎడిబుల్ ఆయిల్ పథకం ద్వారా లబ్ధిదారులకు %ని-1812, +ుఎ%-32 రకానికి చెందిన 100% సబ్సిడీతో వేరుశెనగ విత్తనాలు అందజేశారు, సింగిల్ విండో చైర్మన్ భాస్కర్ రెడ్డి, మండల వ్యవసాయ అధికారి నర్మద, సీఈఓ ధర్మవీర్, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## ఓట్ల చోరీ ప్రజాస్వామ్యానికి ప్రమాదకరం

### ఎండి.అంజాద్ ఆలి టిపిసిసి మైనారిటీ రాష్ట్ర కార్యదర్శి



**మదనపురం సూర్య:** రాహుల్ గాంధీ చేపట్టిన ఓటు చోరీ నినాదం కార్యక్రమానికి, మద్దతుగా టీపీసీసీ మరియు దేవరకద్ర నియోజకవర్గం ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి ఆదేశానుసారం ప్రతి గ్రామ పరిధిలో 100 మంది ఓటరులతో రాహుల్ గాంధీ కి మద్దతు గా రామన్ పాడు గ్రామంలో ఎండీ అంజాద్ అలీ సంతకాల సేకరణ చెప్పటి, మధునాపురం మండల సమన్వయ కమిటీ కోఆర్డినేటర్ చుక్క మహేష్ కు మంగళవారం రోజు సంతకాల సేకరణ ఫారలు అందించడం జరిగింది. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో 2018 ఎన్నికలలో ఈవీఎం ట్యాంపరింగ్ జరిగిందని, దక్షిణ తెలంగాణ ప్రాంతంలో కాంగ్రెస్ పార్టీ బలంగా ఉన్న కూడా, ఒకే ఒక సీటు గెలవడమే ఈవీఎం ట్యాంపరింగ్ కు సూచిక ని అన్నారు. బీహార్ రాష్ట్రంలో రాహుల్ గాంధీ ఓటు అధికార యాత్ర చేపట్టి ప్రజలను చైతన్య పరచడంతో ఎన్నికల సంఘం కొత్త ఓటర్ లిస్ట్ ప్రకటించిందని రాహుల్ గాంధీ విజయమని అన్నారు.

## చలో రాజ్ భవన్ ముట్టడికి బీసీలు అంతా కదలాలి

### - బీసీ పొలిటికల్ జేఏసీ మదనపురం మండల అధ్యక్షులు మహేందర్ నాయుడు



**మదనపురం సూర్య:** ఈనెల 23 తారీకు బిసి రిజర్వేషన్ల సాధనకై చలో రాజ్ భవన్ ముట్టడి కార్యక్రమాన్ని విజయవంతం చేద్దామని బిసి పొలిటికల్ జేఏసి మండల అధ్యక్షులు మహేందర్ నాయుడు పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం 9 షెడ్యూల్లో బీసీ రిజర్వేషన్లు పెంచి ఉంటే న్యాయపరమైన ఉండేది అన్నారు. బిసి రిజర్వేషన్ల చట్టానికి గవర్నర్ ఆమోదం తెలిపి ఉంటే హైకోర్టులో స్టే వచ్చేది కాదని అన్నారు. పార్టీలకతీతంగా కుల సంఘాలు అతీతంగా ప్రతి ఒక్కరూ తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి వివి గౌడ్, వనపర్తి పట్టణ అధ్యక్షులు దేవర శివ, చెలిమిల రాములు గౌడ్, రమేష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## కంటికి రూపం.. ఇంటి దీపం -సీనియర్ సివిల్ జడ్జ్ విద్య నాయక్



**నారాయణపేట జిల్లా ప్రతినిధి సూర్యన్యూస్:** నారాయపేట జిల్లా కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయంలో "అంతర్జాతీయ బాలికా దినోత్సవం" మంగళవారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సీనియర్ సివిల్ జడ్జి వింధ్య నాయక్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ కంటికి రూపం.. ఇంటి దీపం.మమతకు అపురూపం.. నిండు గుండెకు ఆడపిల్లే మణిదీపం.. అని నారాయణపేట సీనియర్ సివిల్ జడ్జి వింధ్యా నాయక్ పేర్కొన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని కస్తూర్బా బాలికల పాఠశాలలో అంతర్జాతీయ బాలికా దినోత్సవం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్నవింధ్యాణాయక్ మాట్లాడుతు అమ్మ కావాలి.. భార్య కావాలి.. సోదరి కావాలి.. మరికూతురు ఎందుకువద్దు.. అని తెలుపుతూబాలికల హక్కులు, భద్రతపై దేశానికి విద్యార్థులే రేపటి పౌరులుగా ముందడుగులో ఉండాలని అన్నారు, ప్రతి ఒక్క విద్యార్థి కష్టపడి చదివి మంచి హొదాలో ఉండాలని అమ్మాయిలు ఉన్నత విద్యను అభ్యసించడానికి చాలా కష్టపడాలి పడితేనే మంచి హొదాలో ఉంటారు అని చెప్పారు. ప్రతి అమ్మాయి మంచి చదువు చదివి మంచి పేరు తెచ్చుకోవాలని ఉన్నత స్థానంలో ఉండాలని తెలిపారు. సమాజంలో స్త్రీ పాత్ర చాలా కీలకమని పెళ్లి విషయంలో గాని అన్ని ఆలోచించి ముందడుగు వేయాలని తెలిపారు. బాలలు, మహిళలు, యువత, నిరక్షరాస్యులను మభ్యపెట్టి హింసలకు గురిచేసే ప్రమాదం ఉందని ఇలాంటి వాటికి పాల్పడేవారిపై వెంబడే టోల్ ఫ్రీ 1098 నెంబర్ సంప్రదించితే తగిన చర్యలు ఉన్నాయని చట్టాలపై ప్రతిఒక్కరూ అవగాహన కలిగి వుండాలి అని బాల్యవివాహాలు, మూఢనమ్మకలు,సైబర్ నేరాలు, బాలకార్మిక సమస్య పై అవగాహన ఇవ్వడం జరిగింది. వివాహ వయస్సు వచ్చాకనే పెండ్లిళ్లు చేసుకోవాలి, విద్యార్థులు అంకితభావంతో విద్యనభ్యసించి సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో లీగల్ ఎయిడ్ డిఫెన్సె కౌన్సెల్ లక్ష్మిపతి గౌడ్, సీనియర్ అడ్వకేట్ బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు నందునమాజీ, యామిని (ప్రిన్సిపాల్), తిరుపతయ్య (డి.సి.పీ.ఓ), పోలీస్ అధికారి బాలస్వామి, అండ్ పారాలీగల్ వాలంటీర్స్ రూపిక, సమావేశములోఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## గత ఏడాది ఖరీఫ్. రబీ సీజన్లకు సంబంధించిన సీఎంఆర్‌ను వెంటనే ఎఫ్ సిఐకి అప్పగించాలి

### - సివిల్‌సప్లై శాఖ.. రైస్ మిల్లర్‌ల సమావేశంలో అదనపు కలెక్టర్ కిమ్యు నాయక్



**వనపర్తి ప్రతినిధి సూర్య న్యూస్ :** గత ఖరీఫ్, రబీ సీజన్ కు సంబంధించి ఎఫ్.సి.ఐ అప్పగించాల్సిన ధాన్యాన్ని యుద్ధప్రాతిపదికన అప్పగించాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎన్.ఖీమ్యా నాయక్ రైస్ మిల్లర్లను ఆదేశించారు.మంగళవారం ఉదయం అదనపు కలెక్టర్ తన ఛాంబర్ లో సివిల్ సప్లై అధికారులు, రైస్ మిల్లర్లతో సమావేశాన్ని నిర్వహించారు. గత ఖరీఫ్ సీజన్లో రైతుల నుండి ధాన్యం సేకరించి రైస్ మిల్లర్లకు అప్పగించిన వడ్లు ఎన్ని, ఇప్పటి వరకు ఎంత బియ్యం అప్పగించారు అనే వివరాలను సమీక్షించారు. 2024-25 ఖరీఫ్ సీజన్లో జిల్లాలోని మిల్లర్ల నుండి రావాల్సిన సి.యం.ఆర్ ధాన్యం 95,909 మెట్రిక్ టన్నులు కాగా ఇప్పటి వరకు 80,815 మెట్రిక్ టన్నుల ధాన్యం అప్పగించడం జరిగింది. ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి ఇంకా15,094 మెట్రిక్ టన్నుల ధాన్యం అప్పగించాల్సి ఉంది. రబీ సీజన్ కు సంబంధించి 1,57,796 మెట్రిక్ టన్నుల బియ్యం రావాల్సి ఉండగా ఇప్పటి వరకు 61,710 మెట్రిక్ టన్నుల బియ్యం అప్పగించడం జరిగింది. ఇంకా 96,697 మెట్రిక్ టన్నుల బియ్యం మిల్లర్ల నుండి రావాల్సి ఉంది.గత ఖరీఫ్ సీజన్ కు సంబందించి ఎఫ్.సి.ఐ కి అప్పగించాల్సిన ధాన్యం గడువును నవంబర్ 12 వరకు పొడిగించిన నేపథ్యంలో పెండింగ్ ఉన్న సి.యం.ఆర్ ధాన్యం ఎఫ్.సి.ఐ కు , సివిల్ సప్లై కు అప్పగించాల్సిన ధాన్యం యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని ఆదేశించారు. సమీక్ష సందర్భంగా ఒక్కో మిల్లు వారిగా పెండింగ్ వివరాలు వెల్లడించిన అదనపు కలెక్టర్ ఇప్పటి నుండి ప్రతి రోజు రాత్రింబవళ్ళు మిల్లింగ్ చేసి గడువు లోపు ధాన్యం అప్పగించాలని లేని పక్షంలో బ్లాక్ లిస్టు లో ఉంచడం జరుగుతుందని హెచ్చరించారు.పెండింగ్ ఎక్కువ ఉన్న మిల్లలను తనిఖీ చేసివడ్లు ఉన్నాయా లేవాఎ.బి.సి తనిఖీ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఎఫ్.సి.ఐ., సివిల్ సప్లై కు అప్పగించాల్సిన ధాన్యం నాణ్యత ప్రమాణాలు ఖచ్చితంగా పాటించాలని లేని పక్షంలో ధాన్యం రిజెక్ట్ చేయడం జరుగుతుందన్నారు. ఖరీఫ్ తో పాటు రబీ సీజన్ కు సంబందించిన బియ్యాన్ని సైతం యుద్ధ ప్రాతిపదికన మిల్లింగ్ ఆడించి ధాన్యం అప్పగించాలని ఆదేశించారు. మిల్లింగ్ ఆశించకుండా, బియ్యం అప్పగించకుండా ఎంచేస్తున్నారని మిల్లర్లపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వానికి అప్పగించాల్సిన ధాన్యం అప్పగించకుంటే బ్లాక్ లిస్టులో పెట్టడమే కాకుండా రెవెన్యూ రికవరీ యాక్ట్ ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.జిల్లా సివిల్ సప్లై అధికారి విశ్వనాథ్, డి.యం సివిల్ సప్లై అధికారి జగన్మోహన్, రైస్ మిల్లర్లు తదితరులు పాల్గొన్నారు.

## బాలల పై జరిగే శారీరక, మనషిక లైంగిక వేదింపులు నుండి రక్షణకై చైతన్యం : జిల్లా బాలల సంరక్షణ అధికారి నరసింహులు



**ధరూర్ సూర్య న్యూస్ :** మండల పరిధిలోని రేవులపల్లి గ్రామంలో మహిళా శిశు సంక్షేమ శాఖ వారి జిల్లా బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో గ్రామ స్థాయి బాలల పరిరక్షణ కమిటీ సమావేశంను ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా బాలల సంరక్షణ అధికారి నరసింహులు హాజరై మాట్లాడుతూ బాలలందరు శ్వేతాయుత వాతావరణం లో పెరగాలని, చిన్న వయస్సులో పెళ్ళిలు చేయడం చట్ట రీత్యా నేరమని, బాల్య వివాహాలు చేయడం వల్ల కలిగే సమస్యలు, నష్టాలు గురించి అవగాహన కల్పించారు, మరియు బాల కార్మిక వ్యవస్థ వలన పిల్లల భవిష్యత్తు నాశనం అవుతుందని అందుకే పిల్లలను బడికి క్రమం తప్పకుండా హాజరు అయ్యేలా చేయాలని తల్లితండ్రులకు సూచించారు. బాలల సంరక్షణ కౌన్సిలర్ సురేష్ మాట్లాడుతూ బాలలపై ఏవిధమైన వేధింపులు, అకృత్యాలు, హింస జరగకుండా ఉండటంతో పాటు పిల్లలంతా ఆనందంగా ఉండేలా చూసుకోవాల్సిన బాధ్యత తల్లితండ్రులు మీద మరియు బాలల పరిరక్షణ కమిటీ మీద ఉందని అన్నారు. మరియు బాల్య వివాహాలు, బాల కార్మికులు మరియు బాలల పై జరిగే శారీరక, మనషిక మరియు లైంగిక వేదింపులు నుండి రక్షణకై చైత్యనం అవ్వాలని మరియు ఇట్టి సమాచారాన్ని 1098 కాల్ చేసి సమాచారం అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బాలల సంరక్షణ కౌన్సిలర్ సురేష్, పంచాయతీ కార్యదర్శి సురేష్, స్కూల్ ఇంచార్జ్ హెడ్ మాస్టర్ మల్లప్ప, విఓఏ ఆంజనేయులు, అంగన్వాడీ టీచర్లు, ఆశ వర్కర్ పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుని ఎంపిక సమావేశం

**- గ్రామస్థాయి కార్యకర్త అయిన సరే నామినేషన్ వేసుకోవచ్చు**

**- కష్టపడి పని చేసిన కార్యకర్తను అధిష్టానం గుర్తిస్తుంది**



**నర్వ సూర్య న్యూస్:** నారాయణపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుని ఎంపిక ప్రక్రియ లో భాగంగా, సంఘటన్ శ్రీజన్ అభియాన్ కార్యక్రమం, నర్వ మండల కేంద్రంలో ఏఐసీసీ పరిశీలకులు కర్ణాటక ఎమ్మెల్సీ నారాయణ స్వామి,ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయి, మక్తల్ నియోజకవర్గబ్లాక్‌లోని నర్వ మరియు ఉట్కూర్ మండలాలకు సంబంధించిన సీనియర్ నాయకులతో, బినారాయణపేట జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు కె. ప్రశాంత్ కుమార్ రెడ్డి, పోలీస్ చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో సమావేశాన్ని నిర్వహించడం జరిగింది. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాట్లాడుతూ జిల్లా అధ్యక్షుని హొదాకు గ్రామ కార్యకర్తల నుండి జిల్లా నాయకుల వరకు ఎవరైనా సరే అర్హులేనని, ఎలాంటి మొహమాటం లేకుండా నామినేషన్ వేసుకోవచ్చు అని జిల్లా నాయకులు కోరారు. ఏఐసిసి పరిశీలకులు కర్ణాటక ఎమ్మెల్సీ నారాయణస్వామి మరియు ఫిషరిస్ కార్పొరేషన్ చైర్మన్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో కష్టపడి పనిచేసిన కార్యకర్తలను తప్పకుండా అధిష్టానం గుర్తిస్తుందని తెలిపారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుని హొదాకు కార్యకర్తలైన సరే నామినేషన్ వెయ్యాలనుకున్న వాళ్లు నామినేషన్ పత్రం పూర్తి చేసి ఇవ్వాలని కోరారు. ఈ అవకాశానికి రెండు రోజులు గడువు ఉంటుందని ఏఐసీసీ పరిశీలకులు నారాయణస్వామి తెలిపారు. గ్రామస్థాయి కార్యకర్తల తో చర్చించి జిల్లా అధ్యక్షుని ఎన్నుకోవడం, నామినేషన్ చేసుకోవడానికి అవకాశం కల్పించడం, ఎంతో సంతోషకరమని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు సంతోష వ్యక్తం చేశారు. కాంగ్రెస్ సీనియర్ నాయకులు, జిల్లా డిసిసి కార్యవర్గం, నర్వ మండల కార్యవర్గం, ఉట్కూర్ మండలాల మాజీ ప్రజాప్రతి నిధులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల సమస్యలను పరిష్కరిస్తాం - జిల్లా గృహ నిర్మాణ శాఖ అధికారుల సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే వంశీకృష్ణ



**అచ్చంపేట అర్బన్ సూర్య న్యూస్:** అచ్చంపేట నియోజకవర్గంలో నూతనంగా నిర్మించుకుంటున్న ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల సమస్యలు పెండింగ్ బిల్లులు మొదలైన అంశాలపై అచ్చంపేట పట్టణంలోని ప్రజా భవన్ లో రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ హౌసింగ్ డిపార్ట్మెంట్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగిందని అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ తెలిపారు అనంతరం ఎమ్మెల్యే వంశీకృష్ణ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల సమస్యలు పెండింగ్ బిల్లులు ఇతర అంశాలను త్వరగా గుర్తించి వాటిని పరిష్కరించాలని సంబంధిత శాఖ అధికారులకు ఆదేశించారు అప్రూవల్ వచ్చి పెండింగ్లో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను వెంటనే ప్రారంభించాలని సూచించారు ఎప్పటికప్పుడు బిల్లులు ఆమోదం పొందే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు కార్యక్రమంలో ఇరిగేషన్ డిఈ, ఏఈ, అన్ని మండలాల ఎంపీడీవోలు ఇతర అధికారులు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదవాలి - మండల విద్యాధికారి పి మురళీకృష్ణ



**చిన్నచింతకుంట సూర్యన్యూస్:** పాఠశాల విద్యార్థులందరూ కష్టపడి కాకుండా ఇష్టపడి చదివి మంచి జ్ఞానాన్ని పొంది ఉన్నత శిఖరాలను అధిరోహించాలని చిన్నచింతకుంట మండల విద్యాధికారి పి మురళీకృష్ణ అన్నారు మంగళవారం మండల పరిధిలో ధమగ్నాపూర్ గ్రామంలోని ఎంపీ యుపిఎస్ లో విద్యార్థులకు ఐడెంటి కార్డు టై బెల్టులను మండల విద్యాధికారి పి మురళీకృష్ణ ముఖ్యఅతిథిగా పాల్గొని విద్యార్థులకు టై బెల్టు ఐడెంటి కార్డులను పంపిణీ చేయడం జరిగింది ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ ఐడి కార్డులు టై బెల్టులు ధరించడం వలన విద్యార్థులకు ప్రతిరోజు పాఠశాలకు వెళ్లాలని మంచిగా చదువుకోవాలనే బాధ్యతను గుర్తు చేస్తుందని ఆయన తెలిపారు విద్యార్థులు విద్యా ఆటలు పాటలు నేర్చుకొని అన్ని రంగాలలో రాణిస్తూ పాఠశాలకు గ్రామానికి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని ఎంఈఓ కోరారు ఈ కార్యక్రమములో ప్రధానోపాధ్యాయురాలు జయలక్ష్మి ఉపాధ్యాయులు యాదమ్మ కృష్ణవేణి ఈశ్వరయ్య సిఆర్పి విజయసింహ విద్యార్థులు పాల్గొన్నారు.

## నేటినుంచి ఉచిత గాలికుంటు నివారణ టీకాలు



**నవాబుపేట్ సూర్య న్యూస్:** మండల వ్యాప్తంగా నేటి(15వ,తేదీ బుధవారం) నుంచి వచ్చేనెల 14వ,తేదీ వరకు పశువులకు ఉచిత గాలికుంటు నివారణ టీకాలను అందించనున్నట్లు మండల పశు వైద్యాధికారులు డా.దివ్యభారతి, డా.రమేష్లు పేర్కొన్నారు. మంగళవారం డా.దివ్యభారతి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పశు సంపదను పెంచాలని సదుద్దేశంతో పశువులకు ఉచిత గాలికుంటు నివారణ టీకాలను అందిస్తున్నట్లు, సీజనల్గా వైరస్ వల్ల గాలికుంటు వ్యాధి సోకుతుందని, దీంతో పాడి పశువులలో పాల దిగుబడి తగ్గుతుందని,ఈ వ్యాధి నివారణకు ఉచితంగా టీకాలు అన్ని గ్రామాలలో పశు వైద్య శాఖ ఆధ్వర్యంలో అందించబడతాయని.మూడు నెలల పూర్తయిన పశువులకు (లేగదూడలకు, గేదె పిల్లలకు) కూడా ఈ టీకాలను అందిస్తామని, మండల వ్యాప్తంగా పాడి పశువులు (గేదెలు) ఉన్న రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె అన్నారు.

## ఆంజనేయస్వామి బ్రహ్మోత్సవాలను జయప్రదం చేయాలి



**తెలకపల్లి సూర్యన్యూస్:** మద్దిమడుగు పబ్బతి ఆంజనేయస్వామి బ్రహ్మోత్సవాలను జయప్రదం చేయాలని తెలకపల్లి భక్త బృందం కోరింది, మండల కేంద్రం ప్రధాన చౌరస్తాలో మంగళవారం బ్రహ్మోత్సవ గోడపత్రికలు విడుదల చేశారు, నవంబర్ 30 నుంచి డిసెంబర్ 4 వరకు బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తారని తెలిపారు, అదేవిధంగా మద్దిమడుగు ఆంజనేయస్వామి సన్నిధిలో ఈనెల 23 నుంచి 26 వరకు హనుమాన్ దీక్ష మాల ధారణ చేసున్నారు, డిసెంబర్ 1నుంచి 4 వరకు మాల ధారణ విరమణ కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు, భక్త బృందం సభ్యులు సురేందర్ గౌడ్, ఐతికె స్వామి, భాష మోని రమేష్ , బోయ రాజు, భాస్కర్, రాములు, మహబూబ్ బాషా తదితరులు పాల్గొన్నారు.

# 16న పాలమూరు యూనివర్సిటీ 4వ స్నాతకోత్సవ వేడుకలు

- ఉత్తమ ఫలితాలు సాధించినవారికి బంగారు పతకాలు అందజేత
- రెండవ దశ న్యాక్ అక్రిడేషన్ పూర్తి




**మహబూబ్నగర్ పియు సూర్యన్యూస్:** పాలమూరు విశ్వవిద్యాలయం నాలుగవ స్నాతకోత్సవం అక్టోబర్ 16న ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 12గంటల 30ని వరకు విశ్వవిద్యాలయ గ్రంథాలయ ఆడిటోరియంలో నిర్వహిస్తామని పియు వీసీ ప్రొ జీఎన్ శ్రీనివాస్ ఫార్మసీ కళాశాలలో మంగళవారం ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో తెలిపారు. వీసీ ప్రొ శ్రీనివాస్ మాట్లాడుతూ,ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర గవర్నర్ మరియు చాన్సలర్ జిష్ణు దేవ్ వర్మ అధ్యక్షత వహిస్తారని తెలిపారు.ప్రముఖ పారిశ్రామికవేత్త మన్నె సత్యనారాయణ రెడ్డి స్నాతకోపన్యాసం చెయ్యనున్నారన్నారు. నాలుగవ స్నాతకోత్సవ కార్యక్రమ నిర్వహణకు ఏర్పాటు చేసిన కమిటీల సహకారంతో నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో 12 పిహెచ్.డీలు (కెమిస్ట్రీ-5, మైక్రోబయాలజీ-5, బిజినెస్ మానేజ్మెంట్-1, కామర్స్-1), 83 బంగారు పతకాలు, 2,809 పీజీ, 8,291 ప్రొఫెషనల్ కోర్సులు మరియు 18,666 యూజీ డిగ్రీలు ప్రదానం చేయబడతాయని అన్నారు.గతంలో నిర్వహించిన స్నాతకోత్సవాల వివరాలు తెలుపుతూ, నవంబర్ 20న, 2014లో నిర్వహించిన మొదటి స్నాతకోత్సవానికి అతిథిగా బెంగళూరులోని న్యాక్ డైరెక్టర్ ప్రొఫెసర్ ఏ.ఎన్. రాయ్ హాజరయ్యారు.మొత్తం 56 బంగారు పతకాలు మరియు 7636 డిగ్రీలు (యుజి,పిజి) ప్రదానం చేయబడ్డాయన్నారు. రెండవ స్నాతకోత్సవం మార్చి 6న, 2019 లో జరిగింది.ప్రధాన అతిథిగా చెన్నై విశ్వవిద్యాలయం పూర్వ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఎస్.పి. త్యాగరాజన్ విచ్చేశారు. మొత్తం 14,675 డిగ్రీలు (పీజీ,యూజీ)మరియు 115 బంగారు పతకాలు ప్రదానం చేయబడ్డాయి. మూడవ స్నాతకోత్సవ కార్యక్రమం నవంబర్ 24 న, 2022లో జరిగింది. ముఖ్యఅతిథిగా తెలంగాణ గవర్నర్ మరియు చాన్సలర్ డాక్టర్ తమిళసై సౌందరరాజన్ హాజరయ్యారు. మొత్తం 6 పీహెచ్.డి. (కెమిస్ట్రీ-3, ఇంగ్లీష్-2, మైక్రోబయాలజీ-1), 33,577 డిగ్రీలు (యూజీ,పీజీ) మరియు 71 బంగారు పతకాలు ప్రదానం చేయబడ్డాయి. పాలమూరు విశ్వవిద్యాలయం ఇటీవల రెండవ దశ న్యాక్ అక్రిడిటేషన్ పూర్తి చేసుకుందని తెలిపారు. కార్యక్రమం ప్రారంభానికి ముందు విశ్వవిద్యాలయ పాలక మండలి ప్రత్యేక సమావేశం నిర్వహిస్తామన్నారు. స్నాతకోత్సవానికి దరఖాస్తు చేసిన విశ్వవిద్యాలయ బంగారు పతక విజేతలు (ప్రతి విభాగంలో అత్యధిక మార్కులు సాధించిన వారు) మరియు వారితో వచ్చిన తల్లిదండ్రులకు ప్రవేశ పాసులు జారీ చేయబడతాయన్నారు. వీరికి మాత్రమే బంగారు పతకాలు మరియు సర్టిఫికెట్లు ప్రదానం చేయబడతాయి. విద్యార్థుల తల్లిదండ్రులు, కళాశాలల ప్రధానాచార్యులు మరియు మేనేజ్మెంట్ సభ్యులు కార్యక్రమాన్ని ప్రత్యేకంగా వీక్షించడానికి ఫార్మసీ కళాశాల ఆడిటోరియంలో ప్రత్యేక ఏర్పాట్లు చేస్తామన్నారు. విశ్వవిద్యాలయ విద్యార్థుల కోసం ఇండోర్ కాంప్లెక్స్ (క్రీడా భవనం) లో కూడా ప్రత్యేక ఏర్పాట్లు చేస్తామన్నారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి బోధన మరియు బోధనేతర సిబ్బందితో కూడిన 7 కమిటీలు ఏర్పాటు చేయబడ్డాయన్నారు. కార్యక్రమంలో పోయి వీసీ ప్రొ జీఎన్ శ్రీనివాస్,రిజిస్ట్రార్ ప్రొ రమేష్ బాబు, డా నాగం కుమారస్వామి డైరెక్టర్ ఎస్సీ,ఎస్టీ,పరీక్షల నియంత్రణ అధికారి డా ప్రవీణ, డా గాలెన్న పిఆర్ఓ, డా శ్రీధర్ రెడ్డి,పియు అధ్యాపకులు పాల్గొన్నారు.

# బ్లాక్ మెయిల్లో సిద్ధహస్తుడు ఆనంద్ కుమార్

- దొంగల గుంపును పెట్టి దోచుకోవడమే పని.
- ఆనంద్ కుమార్ అంటేనే ప్రజలు చిదరించుకుంటున్నారు.
- రాజకీయ సన్యాసం ప్రజలు మీకెప్పుడో ఇచ్చారు.
- అవగాహన రహితంగా మాట్లాడడం సరికాదు.
- మాజీ మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం.



**కల్వకుర్తి సూర్య న్యూస్ :** బ్లాక్ మెయిల్లో సిద్ధహస్తుడు ఆనంద్ కుమార్ అని మాజీ మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం అన్నారు. మంగళవారం కల్వకుర్తి పట్టణంలోని వైఆర్ఆర్ కాంప్లెక్స్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాజీ మున్సిపల్ చైర్మన్ రాచోటి శ్రీశైలం, మాజీ వైస్ చైర్మన్ ఎండి షాహిద్ లతో కలిసి సత్యం మాట్లాడుతూ పట్టణంలోని 57/ఏ/2లో మున్సిపాలిటీ స్థలం అక్రమ రిజిస్ట్రేషన్ లో తమకు ఎలాంటి సంబంధం లేకున్నా ఇటీవల పత్రికా ముఖంగా మాపై అవగాహన రహితంగా మాట్లాడడం ఆనంద్ కుమార్ కు సరికాదని ఆయన మండిపడ్డారు, దొంగల గుంపును పెట్టి దోచుకున్నది మేమా మీరా అని ప్రజలు గమనిస్తున్నారని సత్యం పేర్కొన్నారు, మున్సిపల్ ఆస్తులు అన్యాక్రాంతం కాకుండా కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని, నోటికొచ్చినట్లు అనవసర ఆరోపణలు చేయడం సహించేది లేదని హెచ్చరించారు, రాజకీయ సన్యాసం గురించి ఆనంద్ కుమార్ మాట్లాడటం విడ్డూరంగా ఉందని ప్రజలు ఎప్పుడో రాజకీయ సన్యాసం ఇచ్చారని ఎద్దేవా చేశారు, ఆనంద్కుమార్ అంటేనే ప్రజలు ఛీదరించుకుంటున్నారని తనదైన శైలిలో విరుచుకుపడ్డారు, స్వార్థ రాజకీయాల కోసం ఇతరులపై బురదల్లే ప్రయత్నం మానుకోవాలని హితవ్ పలికారు, గుమ్మడికాయ దొంగ అంటే భుజాలు తడుముకున్నట్లుగా ఆనంద్ కుమార్ తీరు ఉన్నదన్నారు, సంపాదించుకోవడానికి రాజకీయాల్లోకి రాలేదని ప్రజలకు సేవ చేసేందుకేనని, చివరి రక్తపు బొట్టు వరకు ప్రజాసేవలో ఉంటామని సత్యం పేర్కొన్నారు, చట్టవిరుద్ధంగా ఏరోజు పనిచేయలేదన్నారు, లేబర్ ఏజెన్సీ ఆదిత్య ఎంటర్ప్రైజెస్ తో రాష్ట్రవ్యాప్తంగా 20 మున్సిపాలిటీలలో మున్సిపల్ జీతాలు ఇచ్చేవారని కల్వకుర్తి ఒక్కటి కాదని సత్యం పేర్కొన్నారు, గ్రామపంచాయతీ భ్రమలోనే ఉన్నారని, నగర పంచాయతీ,మున్సిపల్ అయిందని అది గుర్తుంచుకోవాలని ఎద్దేవా చేశారు, వై ఆర్ ఆర్ కాంప్లెక్స్ అసెస్మెంట్ చెయ్యాలని 2021,2023లో మున్సిపల్ కమిషనర్ కు అర్జీ పెట్టుకోవడం జరిగిందన్నారు, అధికారులు ఆలస్యం చేశారే తప్ప ఎప్పుడు అసెస్మెంట్ చేసిన టాక్సీ కట్టేందుకు సిద్ధంగా ఉన్నానని సత్యం తెలిపారు. అదేవిధంగా రోడ్డుకు ఏర్పాటుచేసిన ర్యాంపును క్లియర్ చేయాలని ఆర్అండ్బి అధికారులకు గతంలోనే సూచించినట్లు సత్యం వెల్లడించారు. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో 22 వార్డులలో తామే గెలుస్తామని కాంగ్రెస్ నేతలు పగటి కలలు కనడం విడ్డూరంగా ఉందని, ఎవరు గెలుస్తారో ప్రజలే న్యాయ నిర్ణేతలని సత్యం తెలిపారు. కల్వకుర్తి మున్సిపల్ స్థలాలను కాపాడాల్సిన మున్సిపల్ కమిషనర్ అలసత్వం వహించడం సరైంది కాదని, ఇది ప్రజల ఆస్తి అని కమిషనర్ గమనించాలని సూచించారు, బిఆర్ఎస్ నాయకులు అక్రమాలు చేస్తే నేను బయట పెడతానని, మీ కాంగ్రెస్ నాయకులు అక్రమాలు చేస్తే మీరు బయట పెడతారా అని సత్యం సవాల్ విసిరారు, అదేవిధంగా కల్వకుర్తి పట్టణంలో మునిసిపల్ ఆస్తులపై స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ప్రత్యేక దృష్టి సారించాలని సత్యం కోరారు. అనంతరం మాజీ వైస్ చైర్మన్ షాహిద్ మాట్లాడుతూ 57/ఏ/2 సర్వే నెంబర్ లో 2009లో ఏ జీపీఏ సయ్యద్ సుజాతఅలీ, ఏ జి పి ఏ చీల రాములు కు అమ్మడం జరిగిందని తెలిపారు, అట్టి స్థలాన్ని 2010లో లేఔట్ చేశారని షాహిద్ తెలిపారు,10 శాతం మున్సిపాలిటీ స్థలానికి తన ప్రమేయం లేకుండా రిజిస్ట్రేషన్ చేసిన విషయంలో తనపై ఆరోపణలు చేయడం సరికాదని షాహిద్ హితవ్ పలికారు, ఈ ప్లాట్లపై నాకు ఎలాంటి సంబంధం ఉన్న ఏ మసీదుకు రమ్మన్నా వచ్చి ప్రమాణం చేస్తానని షాహిద్ తెలిపారు, కనీస అవగాహన లేకుండా మాట్లాడడం సరికాదని వాస్తవాలు తెలుసుకొని మాట్లాడాలని ఆయన ఆనంద్ కుమార్ కు చురకలు అంటించారు, అనంతరం మాజీ చైర్మన్ శ్రీశైలం మాట్లాడుతూ పూటకో పార్టీ మారే ఆనంద్ కుమార్ ప్రజలకు తెలుసని, ఓటుతో బుద్ధి చెప్పారని ఆయన పేర్కొన్నారు, అసత్య ఆరోపణలు తనపై చేస్తే సహించేది లేదని శ్రీశైలం హెచ్చరించారు, ప్రజల కోసమే పని చేశానని ప్రజల ఆశీర్వాదం తనపై ఉందన్నారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ నాయకులు సూర్య ప్రకాష్ రావు, బోజిరెడ్డి, మనోహర్ రెడ్డి, సైదులు గౌడ్, తాహెర్ అలీ, నూనె శ్రీను, బన్నె శ్రీధర్, బండారి శ్రీనివాసులు, గోపాల్, సూరి, ఖాదర్, రామకృష్ణ, ఉన్నారు.

## ఎంబీబీఎస్ విద్యార్థికి సన్మానం



**మాగనూర్ సూర్య న్యూస్ :** మండల కేంద్రానికి చెందిన బస్వరాజ్ కూతురు నందిని నాగర్ కర్నూల్ గవర్నమెంట్ మెడికల్ కాలేజీలో ఎంబీబీఎస్ సీటు సాధించిన సందర్భంగా విద్యార్థిని మంగళవారం గ్రామస్తులు సన్మానించారు. ఇటీవల నీట్ యూజీ పరీక్షలో 455 మార్కులు ఉత్తీర్ణతై మెడికల్ సీటు సాధించిన సందర్భంగా విద్యార్థినిని తో పాటు తల్లిదండ్రులను శాలువాతో సత్కరించారు. అనంతరం ఎంబీబీఎస్ పూర్తి చేసి పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలన్ని గ్రామస్తులు కోరారు. ఈ కార్యక్రమంలో వాకిటి శ్రీనివాసులు,వాబి, ఆంజనేయులు,డిజీల్ సాబెన్న,వెంకటయ్య, బాల్ రాజ్, ఆంజనేయులు , నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రియాంక మృతదేహంతో రోడ్డుపై బైఠాయించి తల్లిదండ్రుల నిరసన. న్యాయం చేయాలంటూ వేడుకోలు..



**మల్దకల్ సూర్య న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలంలో ప్రేమ విషాదం మరింత ఉద్రిక్తత రేపింది. ఆత్మహత్యకు గురైన విద్యార్థిని ఉప్పరి ప్రియాంక (17) మృతదేహంతో కుటుంబ సభ్యులు, బంధువులు మంగళవారం మల్దకల్ బస్టాండ్ చౌరస్తాలో నిరసనకు దిగారు. ఇంటర్ ఫస్టియర్ చదువుతున్న ప్రియాంక మహబూబ్ నగర్ రూరల్ పరిధిలోని రామ్ రెడ్డి గూడా సోషల్ వెల్ఫేర్ జూనియర్ కాలేజీలో విద్యనభ్యసిస్తోంది. ప్రేమ పేరుతో వేధింపు తట్టుకోలేక సోమవారం రాత్రి ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. ప్రియాంక ఆత్మహత్యపై అనుమానాలు వ్యక్తం చేస్తూ, మా కూతురు మరణానికి ఓ యువకుడి కారణమని ఆ యువకుడు పై వెంటనే చర్యలు తీసుకోవాలి, ఆమెకు న్యాయం జరగాలి.అని తల్లిదండ్రులు గ్రామస్తులు మృతదేహంతోనే రోడ్డు పైకి వచ్చి ధర్నా చేపట్టారు. దీంతో గద్వాల రాయచూర్ ప్రధాన రహదారి పూర్తిగా స్తంభించింది. వందలాదిమంది ప్రజలు సంఘటన స్థలానికి తరలివచ్చారు. వాహనాలు, ఆర్టీసీ బస్సులు సుదీర్ఘంగా నిలిచిపోయాయి. ఈ పరిణామాల నేపథ్యంలో గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి అక్కడికి చేరుకొని కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి మాట్లాడుతూ... ప్రియాంక మరణం వెనక ఎవరున్నా వదిలిపెట్టం. కేసును నిష్పక్షపాతంగా విచారణ చేయిస్తాను, అని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే హామీతో సంతృప్తి చెందిన కుటుంబ సభ్యులు, బంధువులు నిరసన కార్యక్రమాన్ని విరమించారు.

## 42% బీసీ రిజర్వేషన్ల అమలుకు పోరాడాలి: రమేష్



**వనపర్తి టౌన్ సూర్య న్యూస్ :** రాష్ట్రంలో 42% బీసీ రిజర్వేషన్లు మనకు బీసీ సంఘాలు మద్దతుదారులు పోరాడాలని సిపిఐ పట్టణ కార్యదర్శి జె రమేష్ కోరారు. వనపర్తి సిపిఐ ఆఫీసులో పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. జనాభాను లెక్కించి దాని ప్రకారమే బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కల్పిస్తూ జీవో తెచ్చారని దాన్ని కొట్టివేయటం బాధాకరమన్నారు. సిపిఐ బీసీలకు 42% రిజర్వేషన్కు మద్దతు ఇస్తూ కోర్టు కేసులో ఇంప్లీడ్ అయిందని బిజెపి, టిఆర్ఎస్ ఎందుకు ఇంప్లీడ్ కాలేదని ప్రశ్నించారు. బిజెపి అసెంబ్లీ చేసిన 42% రిజర్వేషన్ బిల్లును ఆమోదించి ఉంటే ఈ పరిస్థితి వచ్చేది కాదన్నారు. టిఆర్ఎస్ కూడా బీసీ రిజర్వేషన్లకు వ్యతిరేకంగా పనిచేస్తుందన్నారు. బిజెపి బీఆర్ఎస్ పెదవులపై బీసీ రిజర్వేషన్లకు మద్దతు తెలుపుతూ లోపల అమలు కాకుండా కుట్రలు చేస్తున్నాయన్నారు. రేపు బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్రవ్యాప్తంగా 42 శాతం రిజర్వేషన్లకు మద్దతుగా కోర్ట్ స్టేట్ వ్యతిరేకంగా జిల్లా మండల కేంద్రాల్లోఆందోళనలుచేపడుతుందన్నారు. వనపర్తి లో జరిగే ఆందోళనకు సిపిఐ మద్దతు ఇచ్చి పాల్గొంటుందన్నారు. పార్టీలకతీతంగా జిల్లాలో బీసీ సంఘాలు మద్దతుదారులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. పట్టణ నేతలు చిన్న కుర్మయ్య జయమ్మ వంశీ పాల్గొన్నారు.

## మూడో వార్డులో బాకీ కార్డులు ఇంటింటికి పంపిణీ చేసిన బిఆర్ఎస్ నాయకులు



**పెబ్బేరు సూర్య న్యూస్ :** పెబ్బేరు మున్సిపల్ పరిధిలోని 3 వ వార్డ్ బీసీ కాలనీలో బాకీ కార్డులను పంచుతూ అవగాహన కల్పిస్తున్న బి ఆర్ ఎస్ పట్టణ అధ్యక్షులు వి దిలీప్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ నాయకులు. బాకీ కార్డులను పంపిణీ చేశారు దిలీప్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ మహిళలకు మహాలక్ష్మి పథకం ద్వారా 5500,వృద్ధులకు వికలాంగులకు పింఛన్ల ద్వారా 44000,రైతులకు రైతు భరోసా ద్వారా 76000,నిరుద్యోగులకు 2 లక్షల ఉద్యోగాలు,విద్యార్థులకు విద్యా భరోసా , విద్యార్థినులకు స్కూటీలు,కళ్యాణ లక్ష్మీ ద్వారా తులం బంగారం,రైతు కూలీలకు, ఉపాధి కూలీలకు రైతు భరోసా వంటివి బకాయి పడ్డారని ప్రజలు ఈ బాకీ కార్డు చూయించి కాంగ్రెస్ పార్టీ నాయకులను నిలదీయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మేకల కర్రె స్వామి కౌన్సిలర్స్ పార్వతి చిన్న ఎల్లారెడ్డి గోపి బాబు మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ పున్నా విశ్వరూపం శేఖర్ గౌడ్, శంకర్ నాయుడు శివశంకర్ గౌడ్ సాయి రెడ్డి ఎద్దుల సాయినాథ్ వేణు సహదేవుడు సంబు రాము సంతోష్ వేణు రాజు వీరభోజచారి బసవరాజు గౌడ్, గోవర్ధన్ రెడ్డి వెంకటేష్, శేఖర్ ఆచారి జ్యోతి భారతి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## అతివేగంతో అదుపుతప్పి కారు ఒకరికి గాయాలు



**మరికల్ సూర్య న్యూస్:** మరికల్ మండలం లోని పసుపుల గ్రామ స్టేజి దగ్గర మంగళవారం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. మరికల్ నుంచి ఎల్లిగండ్ల వైపు వెళ్తున్న కారు అతి వేగంతో ముందు వెళ్తున్న వాహనాని ఓవర్ టైక్ చేయబోయి అదుపుతప్పి పెట్రోల్ పంపు పక్కన ఆగి ఉన్న టిప్పర్ ను ఢీ కొట్టింది.ఆ పక్కనే ఉన్న ఎక్సెల్ ను ఢీ కొట్టడంతో బండి పై ఉన్న పసుపుల గ్రామానికి చెందిన తిరుమలయ్యకు తీవ్ర గాయాలయ్యాయి.కారు బోల్తా పడిందని అక్కడున్న స్థానికులు తెలిపారు.

# పోషకాహారం ఆరోగ్యవంతమైన జీవనానికి దోహదం

- ఐసిడిఎస్ సిడిపిఓ దమయంతి
- ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించాలి
- తాసిల్దార్ పాండు నాయక్
- శిశు పోషణకు బలమైన పునాది వేయాలి
- ఎంఈఓ బషీర్ అహ్మద్



**లింగాల, సూర్య న్యూస్:** పోషకాహారం ఆరోగ్యవంతమైన జీవనానికి ఎంతగానో దోహదపడుతుందని ఐసిడిఎస్ సిడిపిఓ దమయంతి అన్నారు. చిన్నారులు, బాలింతలు, గర్భిణీల్లో పోషకాహార లోపాన్ని నివారించేందుకు ప్రభుత్వం చేపట్టిన పోషణ మాసోత్సవ మండల స్థాయి అవగాహన సదస్సు ఐసిడిఎస్ బల్మూర్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో మంగళవారం లింగాల మండల కేంద్రంలో నిర్వహించారు. అంగన్వాడీ టీచర్లు,ఆయాలు, ఆశ కార్యకర్తలు, ఏఎన్ఎంలు,వైద్య సిబ్బంది, పొదుపు సంఘాల మహిళలు తదితరులచే ఆరోగ్యకరమైన జీవన శైలికి పాటుపడతామని ప్రతిజ్ఞ చేయించారు. సిడిపిఓ దమయంతి మాట్లాడుతూ మాతా శిశు సంపూర్ణ ఆరోగ్య రక్షణే ధ్యేయంగా ప్రతి ఒక్కరు పని చేస్తూ పోషణ మాస లక్ష్యాన్ని సాధించాలన్నారు. గర్భిణీలు, బాలింతలు తీసుకోవాల్సిన ఆహారం, చిన్నారుల ఆరోగ్య పరిస్థితులపై ఐసిడిఎస్ ఆధ్వర్యంలో అనేక కార్యక్రమాలు చేపట్టినట్లు వెల్లడించారు. పోషణ మాసంలో భాగంగా వివిధ శాఖల సమన్వయంతో పోషకాహారం పై అవగాహన, గర్భిణీల నమోదు తో పాటు వైద్య పరీక్షలు, సీమంతాలు, చిన్నారులకు అన్నప్రాశన కార్యక్రమం (అన్నప్రాశన), అక్షరాభ్యాసం, మహిళలు, చిన్నారుల్లో రక్తహీనత తగ్గించేందుకు క్షేత్రస్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని తహసిల్దార్ పాండు నాయక్ అన్నారు. ఆరోగ్య సంరక్షణ, పిల్లలు ఎదుగుదల, విద్య, సామాజిక పరంగా ప్రజలను చైతన్యవంతులను చేసే అంగన్వాడి కేంద్రాల బలోపేతానికి కృషి చేయాలని అన్నారు. శిశు పోషణకు బలమైన పునాది వేయాలని ఎంఈఓ బషీర్ అహ్మద్ సూచించారు. చిన్నారులకు ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లను నేర్పాలని, బాల్యదశ సంరక్షణకు చర్యలు తీసుకోవాలని సూచించారు. పిల్లల మానసిక వికాసానికి,చదువుకు దోహదపడే కార్యక్రమాలను చేపట్టి పిల్లల బంగారు భవిష్యత్తుకు అంగన్వాడి కేంద్రాలు బాటలు వేస్తున్నట్లు తెలిపారు. అంగన్వాడీ కేంద్రాలు చేసే సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం చిన్నారులకు అన్నపూర్ణ కార్యక్రమంలో భాగంగా చిన్నారులకు అన్న ప్రాసన చేశారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ దమయంతి, తహసీల్దార్ పాండు నాయక్, ఎంఈఓ బషీర్ అహ్మద్, ఏపీవో ఇమామ్ అలీ, ఐసిడిఎస్ సూపర్ వైజర్ లు గిరిజ ,సునీత తదితరులు పాల్గొన్నారు.

# ఎర్రశేఖర్ పై ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నాం

- బీసీల ఎదుగుదల ఓర్వలేని ఎంఎల్ఏ అనిరుధ్ రెడ్డి
- బీసీ సమాజ్ రాష్ట్ర కార్యదర్శి మరియు ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా
- అధ్యక్షుడు మోడల శ్రీనివాస్ సాగర్



**మహబూబ్ నగర్ సూర్య న్యూస్ :** జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖరు తిరిగి కాంగ్రెస్ లోకి తీసుకుంటున్నారన్న సమాచారం పై జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని బీసీ సమాజ్ రాష్ట్ర కార్యదర్శి మరియు ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షుడు మోడల శ్రీనివాస్ సాగర్ మంగళవారం ఒక ప్రకటనలో తీవ్రంగా ఖండించారు. ఫ్యాక్షనిస్ట్ అంటూ సర్పంచ్ పదవి కోసం సొంత తమ్ముడిని చంపిన వ్యక్తి అని సంచులు మోసే వాళ్లు మా పార్టీకి అక్కరలేదంటూ రకరకాల అసభ్యకర వ్యాఖ్యలను ఖండిస్తున్నామని కాంగ్రెస్ పార్టీలో చాలామంది రెడ్డిలు మాత్రమే ఫ్యాక్షనిస్టులు ఉన్నారని వారు రాయలసీమ ప్రాంతంలో చూశామని తెలంగాణలో ఇటువంటి సంస్కృతికి తావు లేదని కానీ జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి ఇలాంటి వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు. 3 సార్లు ఎమ్మెల్యేగా పనిచేసిన ఎర్ర శేఖర్ ను ఇలాంటి దుర్భాషలవడం తగదని రాజకీయాలను రాజకీయంగా చూసుకోవాలని కానీ వ్యక్తిగత విషయాలతో సమాజాన్ని తప్పుదోవ పట్టించే విధంగా ఎమ్మెల్యే మాట్లాడడం విడ్డూరంగా ఉందని కోర్టులు, చట్టాలు తమ పని తాము చేస్తాయని ఆయన అన్నారు. బీసీల ఎదుగుదలను చూడలేని అగ్రవర్ణ ఎమ్మెల్యే , భవిష్యత్తులో తనకు ఎక్కడ పోటీ అవుతాడని భయంతో ఇలా మాట్లాడుతున్నాడని ఈరోజు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా బీసీ భావజాల వ్యాప్తి బలంగా ఉన్నందున రేపు జరగబోవు ఏ ఎన్నికలైనా బీసీలే గెలవడం ఖాయమని శ్రీనివాస్ సాగర్ అన్నారు.కాంగ్రెస్ పార్టీ ఒక్కడి సొంతం కాదని అధిష్ఠానం అన్ని రకాలుగా ఆలోచించే సరైన నిర్ణయం తీసుకుంటుందని మీరు ముందే భయపడి ఇలాంటి వ్యాఖ్యలు మాట్లాడుతుంటే బీసీ సమాజం చూస్తూ ఊరుకునే పరిస్థితులో లేదని సరైన సమయంలో తగిన గుణపాఠం చెబుతామని భవిష్యత్తులో మళ్లీ ఇటువంటి మాటలు, భాషను ఉపయోగిస్తే బీసీ సమాజం మొత్తం నిన్ను రాజకీయంగా ఎదుగుదల లేకుండా చేస్తామన్నారు.

## మాదకద్రవ్యాల రహిత సమాజాన్ని నిర్మిద్దాం :

**వి. రజని సీనియర్ సివిల్ జడ్జ్ మరియు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి.**






**వనపర్తి టౌన్ సూర్య న్యూస్ :** విద్యార్థులు మత్తు పదార్థాలకు మరియు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి అని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి మరియు సీనియర్ సివిల్ జడ్జ్ వి రజని అన్నారు. మంగళవారం వనపర్తి జిల్లాలోని మదనాపురం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మరియు కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు చట్టాలపై అవగాహన సదస్సు జరిగింది. ఈ సదస్సులో జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి వి రజని విద్యార్థులకు ఆర్టికల్ (14), ఆర్టికల్ (19) మరియు ఆర్టికల్ (21) యొక్క ప్రాముఖ్యతను వివరించారు. ఈ ఆర్టికల్స్ ను గోల్డెన్ ట్రయాంగిల్ ఆర్టికల్స్ అంటారు అని తెలియజేశారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల సమస్యలను పరిష్కరించడానికి లీగల్ లిటరసీ క్లబ్ ను ఏర్పాటు చేశారు. అదేవిధంగా మహిళలకు, చిన్నపిల్లలకు, షెడ్యూల్ ట్రైబ్స్, షెడ్యూల్ క్యాస్ట్, వయోవృద్ధులకు, మతి స్థిమితం లేని వారికి, సామూహిక విపత్తు మరియు మానవ అక్రమ రవాణా బాధితులకు ఉచిత న్యాయ సహాయం అందిస్తాం అని తెలియజేశారు. మరియు బాల్య వివాహాల నిషేధ చట్టం, బాల కార్మికుల నిర్మూలన చట్టం, మోటార్ వాహనాల చట్టం, ఉచిత మరియు నిర్బంధ విద్య హక్కు చట్టం గురించి అవగాహన కల్పించారు. ఉచిత న్యాయ సలహాల కొరకు నల్సా 15100 టోల్ ఫ్రీ నెంబర్ ను సంప్రదించవచ్చు అని తెలియజేశారు. కార్యక్రమాలలో డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ కృష్ణయ్య, సీనియర్ న్యాయవాది అశోక్ గౌడ్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మద్దిలేటి కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ రేణుక, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# వనపర్తి లో తాళ్ల చెరువు కట్టపై కంప చెట్లు తొలగించండి

**వనపర్తి టౌన్ సూర్య న్యూస్ :** వనపర్తి పట్టణంలోని తాళ్ల చెరువు కట్టపై ఉన్న రోడ్డు వెంబడి పెరిగిన కంప చెట్లు పిచ్చి మొక్కలను తొలగించాలని, చెరువు కట్టపై ఉన్న పిచ్చి మొక్కలు కంపచెట్లు ఎక్కువ ఉండడంతో ఇదివరకు లాగా ఎక్కువమంది వాకింగ్ జాగింగ్ చేయుటకు రావడంలేదని, ఇదివరకు ఇక్కడ ప్రజలు సాయంత్రం వేళ ఉదయం పూట వందలాదిమంది ప్రశాంతమైన వాతావరణంలో ఉండుటకు వచ్చేవారు ప్రస్తుతం ఈ విధంగా వాతావరణం ఉండటంతో చెరువు కట్టపై ఎవరు కనిపించడం లేదు అని అన్నారు. కావున సంబంధిత అధికారులు కట్టను పరిశీలించి కలుపు మొక్కలను కంప చెట్లను తొలగించి చెరువు కట్టను పరిశుభ్రంగా ఉంచాలని



సామాజిక కార్యకర్త గొనికాడి యాదయ్య కోరడం జరిగింది.

## ప్రతి ఒక్కరూ సంక్షేమ పథకాలు వినియోగించుకోవాలి:అశోక్



**వనపర్తి రూరల్ సూర్య :** వనపర్తి మండల పరిధిలోని కడుకుంట్ల గ్రామంలో ఎస్ ఎస్ టి( సొసైటీ ఫర్ సోషల్ ట్రాన్స్ఫర్మేషన్) అనే స్వచ్ఛంద సంస్థ, ఆర్థిక అక్షరాస్యత కేంద్రం ఆధ్వర్యంలో కడుకుంట్ల గ్రామ బస్టాండ్ ఆవరణలో సమావేశం నిర్వహించి సంక్షేమ పథకాలు, సైబర్ భద్రతలపై కళాకారులతో కళాజాత కార్యక్రమం నిర్వహించి ఆటపాటలతో సంక్షేమ పథకాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సమావేశంలో స్టేట్ కోఆర్డినేటర్ అశోక్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ కేంద్ర ప్రభుత్వ సామాజిక భద్రత పథకాలైన ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన, ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన, అటల్ పెన్షన్ యోజన తప్పనిసరిగా తీసుకొని ఆర్థిక భద్రత పొందాలని సూచించారు. పెరుగుతున్న సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని వ్యక్తిగత వివరాలను ఎవరికి ఇవ్వకుండా జాగ్రత్త వహించాలని అన్నారు. మోసపూరిత ప్రకటనలను నమ్మవద్దని సైబర్ నేరానికి గురైతే తక్షణమే 1930 టోల్ ఫ్రీ నెంబర్ కు సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిజిబి బ్యాంకు ఫీల్డ్ ఆఫీసర్ శంకర్, జిల్లా కోఆర్డినేటర్ శేఖర్, గ్రామ మాజీ సర్పంచ్ బాలకృష్ణ, ఆర్థిక అక్షరాస్యత కేంద్రం కౌన్సిలర్లు ప్రదీప్ కుమార్, ఆంజనేయులు, కళాకారులు నారాయణ అతని టీం మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ట్రాన్స్పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా మహాసభలను జయప్రదం చేయండి. జిల్లా అధ్యక్షులు వెంకటేశ్వర్లు.

**ఉండవెల్లి సూర్య న్యూస్ :** 17న అలంపూర్ చౌరస్తాలో తెలంగాణ పబ్లిక్ అండ్ ప్రైవేటు రోడ్డు ట్రాన్స్పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ లో జోగులాంబ గద్వాల జిల్లా రెండవ మహాసభలు అల్లంపూర్ చౌరస్తాలో ఏర్పాటు చేసినట్లు ఈ సభలను జయప్రదం చేయాలని సిఐటి జిల్లా అధ్యక్షులు వెంకటేశ్వర్లు ఒక ప్రకటనలో తెలిపారు. మంగళవారం అల్లంపూర్ చౌరస్తా లోని వ్యవసాయ మార్కెట్ యార్డులో తాలూకాలోని డ్రైవర్ల తోటి సమావేశని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని వారి విమర్శించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో డ్రైవర్లకు 12000 రూపాయలు చొప్పున జీవన భృతి చెల్లిస్తున్నట్లు తెలిపారు. 2019లో కేంద్ర ప్రభుత్వం మోటార్ వాహనాల చట్టం సవరణ బిల్లు ద్వారా రవణ రం౧

## ఎం ఆర్ ఐ గా బాధ్యతలు చేపట్టిన రవితేజ



**మల్దకల్ సూర్య న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల ఎం ఆర్ ఐ గా రవితేజ సోమవారం పదవి బాధ్యతలు స్వీకరించారు. మానవపాడు మండలం నుండి ఇక్కడికి వచ్చారు. ఇక్కడ పని చేస్తున్న ఎం ఆర్ ఐ మధు డిప్యూటేషన్ పై మానవపాడు మండలానికి వెళ్లారు. ఈ సందర్భంగా రవితేజ మాట్లాడుతూ గ్రామాలలో ప్రజలు, రైతులు, విద్యార్థులు, అధికారులకు సహకరించాలని ఆయన సూచించారు. అందరికీ అందుబాటులో ఉంటూ రెవిన్యూ సంబంధమైన సమస్యలను జాప్యం లేకుండా త్వరితగతిన పరిష్కారం చేసి రైతులకు ఇబ్బందులు జరగకుండా చర్యలు చేపడతానన్నారు.

## బాధిత కుటుంబానికి కాలనీ యువకులు ఆర్థిక సహాయం



**గోపాలపేట సూర్య :** మండల పరిధిలోని రామ్ నగర్ కాలనీకి చెందిన ధ్యారా పోగు రామచంద్రి అనారోగ్యంతో మృతి చెందడంతో ఆ కుటుంబానికి కాలనీ యువకులు 15 వేల రూపాయలు ఆర్థిక సహాయం చేశారు రామచంద్ర గత 15 రోజులు క్రితం మరణించగా కాలనీ మిత్రులు మానవత్వంతో స్పందించి రామ్ నగర్ కాలనీ సేవాసమితి వారు చర్చించుకొని ఆర్థిక సహాయం చేయాలన్న పట్టుదలతో భార్య విజయ కు రూపాయలు అందజేశారు అంతేగాక ఆమెకు మరో ధైర్యాన్ని నింపారు రాంనగర్ కాలనీ సేవాసమితి ఎల్లవేళలా అండగా ఉంటుందని ధైర్యం ఇచ్చారు.

## ఇసుక ట్రాక్టర్ పట్టివేత

**నవాబుపేట్ సూర్య న్యూస్:** అక్రమంగా ఇసుకను రవాణా చేస్తున్న ట్రాక్టర్ ను మండల పోలీసులు పట్టుకున్నారు. మంగళవారం ఉదయం ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను ట్రాక్టర్లో తరలిస్తున్న మండల పరిధిలోని హన్మసానిపల్లి గ్రామానికి చెందిన వెంకటయ్యను,రుద్రారం సమీపంలో అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ విక్రమ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండల పరిధిలో ఎవరైనా ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక రవాణా చేస్తే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

## బాకీ కార్డులు పంపిణీ చేసిన బిఆర్ఎస్ నాయకులు



**గోపాలపేట సూర్య :** గోపాలపేట మండల కేంద్రంలో టిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీ ప్రజలకు బకాయి పడ్డ రూపాయలను వివరిస్తూ బాకీ కార్డులు పంపిణీ చేశారు ఈ సందర్భంగా టిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి అమలు కాని హామీలతో గ్యారెంటీ కార్డులు పంచి అధికారంలోకి వచ్చిన నూరు రోజులలో అమలు చేస్తామని ఆరోపించారు స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా ఓట్ల కోసం వచ్చే కాంగ్రెసు నాయకులను నిలదీయాలని అన్నారు మహిళలకు వృద్ధులకు వికలాంగులకు రైతులకు కల్యాణ లక్ష్మి తులం బంగారం నిరుద్యోగులకు రెండు లక్షల ఉద్యోగులకు విద్యార్థులకు విద్యా భరోసా విద్యార్థి లకు స్కూటీలు ధాన్యానికి బోనస్ వంటి వాటిపై బకాయి పడ్డారని ఈ విషయాన్ని ప్రజల గమనించిడిమాండ్ చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు బొల్లెద్దుల బాలరాజు మాజీ సర్పంచ్ శ్రీనివాసులు నాయకులు చంద్రశేఖర్ కాశీనాథ్ టౌన్ అధ్యక్షుడు రాజేష్ గౌడ్ ఎండి మతిన్ ఎద్దుల గోపాల సత్యనారాయణ మన్యం నాయక్ శివ జహంగీర్ తదితరులున్నారు.

## నేడు మామిళ్లపల్లిలో గాలికుంటు వ్యాధి నివారణ టీకాల ప్రారంభం. - హాజరుకానున్న ఎమ్మెల్యే, కలెక్టర్

**ఉప్పునుంతల, సూర్య న్యూస్:** మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో అక్టోబర్ 15 నుండి నవంబర్ 14 వరకు పశువులు మరియు గేదెలకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయనున్నట్లు మండల పశువైద్యాధికారి నరేందర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా నేడు మామిళ్లపల్లి గ్రామంలో టీకా కార్యక్రమం ప్రారంభోత్సవం నిర్వహించబడుతుంది. ఈ ప్రారంభోత్సవానికి అచ్చంపేట నియోజకవర్గ ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీ కృష్ణ మరియు నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ శ్రీ బాదావత్ సంతోష్ కుమార్ హాజరుకానున్నారు. ఈ సందర్భంగా ఈ సందర్భంగా పశువైద్యాధికారి మాట్లాడుతూ గ్రామంలోని పాడి రైతులు తప్పనిసరిగా తమ పశువులు మరియు గేదెలకు టీకాలు వేయించుకోవాలని, వ్యాధి నివారణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## స్నేహితుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



**లింగాల,సూర్య న్యూస్:** ఆకస్మికంగా మృతి చెందిన బాల్యమిత్రుని కుటుంబం పేదరికంతో మగ్గుతుండడాన్ని చూసి చలించిపోయిన స్నేహితులు ఆ కుటుంబాన్ని ఆదుకుంటూ ఆర్థిక సహాయం అందించి అందరికి ఆదర్శంగా నిలిచిన సంఘటన లింగాలలో మంగళవారం జరిగింది. మండల పరిధిలోని చెన్నంపల్లి గ్రామానికి చెందిన ఈశ్వరయ్య (51) ఇటీవల గుండెపోటుతో మృతి చెందాడు. ఇంటికి పెద్ద దిక్కై కుటుంబాన్ని పోషిస్తున్న ఈశ్వరయ్య చనిపోవడంతో ఆ కుటుంబ ఆర్థిక ఇబ్బందులను దూరం చేసి ఆదుకోవాలని బాల్యమిత్రులు పూనుకున్నారు. 1990-91 విద్యా సంవత్సరం 10వ తరగతి మిత్రులు 21వేల రూపాయలు సేకరించి మృతి చెందిన మృతుని భార్య శ్యామలమ్మ, కొడుకు భాను ప్రకాష్, కూతురు ఆలేఖ్య లకు అందజేశారు. పేదరికంతో మగ్గుతున్న స్నేహితుని కుటుంబానికి ఆదుకుంటూ ఆర్థిక సహాయం అందజేసి అండగా నిలిచిన బాల్య మిత్రులు అందరికీ ప్రేరణగా నిలిచారని పలువురు అన్నారు. ఈ కార్యక్రమంలో బాల్యమిత్రులు ఖాలీద్, మాలిక్, దేవేందర్, దారారం శ్రీను,వీరేష్, తిరుపతయ్య బాలు నాయక్, నజీర్ ఖాన్, అగ్గి స్వామి తదితరులు పాల్గొన్నారు.

## 26న గోరటి వెంకన్నకు సన్మానం



**తెలకపల్లి సూర్య న్యూస్ :** ఈనెల 26న ప్రముఖ కవి వాగ్గేకారుడు డాక్టర్ గోరటి వెంకన్నకు సన్మాన సభ ఏర్పాటు చర్చించినట్లు ఎంపీ మల్లురవి తెలిపారు. మంగళవారం మండల పరిధిలోని గౌరారం గ్రామంలోని గోరటి వెంకన్న ఇంటిని ఆయన సందర్శించారు. డాక్టర్ గోరటి వెంకన్నకు ఇటీవల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ డాక్టర్ రేటు ఇచ్చి సన్మానించింది. జిల్లాలోని వివిధ ప్రాంతాల్లోని కవులు కళాకారులు మేధావులు విద్యావంతుల ఆధ్వర్యంలో డాక్టర్ మల్లు రవి సమక్షంలో సన్మాన సభను ఏర్పాటు చేయనున్నారు. ఈ ప్రాంత వాసి డాక్టర్ గోరటి వెంకన్న సన్మానించుకోవడం సంతోషకరమని ఈ సభ గౌరారంలో భారీ ఎత్తున జరుగుతుందన్నారు. ఈ సభ ఎలా నిర్వహించాలి అనేదానిపైన గ్రామస్తులతో చర్చించారు .ఈ సన్మాన సభకు జిల్లాలోని కవులు కళాకారులు మేధావులు విద్యావంతులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లను సందర్శించి పరిశీలించారు. గ్రామంలో గౌరారం గూడ చెరువు కింద కాలువల మరమ్మతులు చేపిస్తానని రెండో విడతలో ఇందిరమ్మ ఇండ్లు గ్రామానికి వారిని ఎక్కువ మంజూరయ్యే విధంగా చూస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఆయన వెంట డిసిసిబి చైర్మన్ మామిళ్లపల్లి విష్ణువర్ధన్ రెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ రమణ రావు సింగిల్ విండో వైస్ చైర్మన్ మామిళ్ళపల్లి యాదయ్య మాజీ ఎంపీపీ బండ పర్వతాలు కాంగ్రెస్ నాయకులు మామిడాల మనోహర్ రెడ్డిమాధవులు వల్లపరెడ్డి బోయ మల్లయ్య కురుమూర్తి సాంబశివుడు వెంకటయ్య రఘు కుమార్ కురుమూర్తి శ్రీనివాసులు నాగరాజు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఉరేసుకొని యువకుని ఆత్మహత్య



**వంగూరు సూర్య న్యూస్.** మండల పరిధిలోని శ్రీశైలం హైదరాబాద్ ఎక్స్ రోడ్ సమీపంలో యువకుడు చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డ సంఘటన చోటుచేసుకుంది. వివరాల ప్రకారం తెలకపల్లి మండలం ఆలేరు గ్రామానికి చెందిన సందరాజు నవీన్ తండ్రి పుల్లయ్య వయస్సు 26 అనే యువకుడు జల్సాలకు అలవాటు పడి ఆర్థిక ఇబ్బందులతో క్షణికావేశంతో జీవితం మీద విరక్తి చెంది మంగళవారం ఉదయం చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతుని తల్లి తిరుపతమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ ఐ మహేష్ తెలిపారు.

## పోషక విలువలు కలిగిన ఆకుకూరలనే ఎక్కువగా భుజించాలి ఘనంగా పోషక మాస వారోత్సవాలు



**బిజినపల్లి సూర్య న్యూస్ :** గర్భిణీలు బాలింతలు పోషక విలువలు కలిగిన ఆకుకూరలనే ఎక్కువగా భుజించాలని తద్వారా పుట్టబోయే పిల్లలు ఆరోగ్యవంతంగా ఉంటారని మహిళ శిశు సంక్షేమ జిల్లా అధికారి రాజేశ్వరి కోరారు మంగళవారం మండల కేంద్రంలో ఘనంగా పోషక మాస వారోత్సవాలను నిర్వహించారు ఈ సందర్భంగా పోషక విలువలు కలిగిన ఆకుకూరలతో వివిధ వంటకాలను తయారుచేసి ప్రదర్శించారు గర్భిణీ స్త్రీలు బాలింతలు కిశోర బాలికలకు పోషక విలువల పైన అవగాహన కల్పించారు గర్భిణీ స్త్రీలకు పామూహిక శ్రీమంతాలు అన్న ప్రసాదం వంటి కార్యక్రమాలను నిర్వహించి అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో సిడిపిఓ సంగీత ఎంపీడీవో కథలప్ప ఎంఈఓ రఘునందన్ శర్మ వివిధ సెక్టర్ల సూపర్వైజర్లు అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్ పట్టివేత



**దామరగిద్ద సూర్య న్యూస్ :** ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తున్నటువంటి శంకర్ నాయక్ తండ్రి రాము నాయక్, ఊరు సుల్తాన్పూర్ తాండ దౌల్తాబాద్ మండలానికి చెందినటువంటి వ్యక్తిని మరియు అతనికి చెందినటువంటి ట్రాక్టర్ నంబర్ టీజీ 34 టి 1284 ను విట్టలాపూర్ గ్రామ శివారులో దామరగిద్ద పోలీసు బృందం వారు పట్టుకొని కేసు నమోదు చేసినట్టు ఎస్ ఐ పి రాజు తెలిపారు.

# రాష్ట్రస్థాయి ఆర్చరీ పోటీలకు ఉమ్మడి పాలమూరు జిల్లా జట్టు ఎంపిక



మహబూబ్ నగర్ క్రీడలు సూర్య న్యూస్ : మంగళవారం స్టేడియం గ్రౌండ్లో ఉమ్మడి జిల్లా స్థాయి బాల బాలికల అండర్ 14 ,అండ్ అండర్ 17 ఇయర్స్ ఎస్ జి ఎఫ్ ఐ జట్లను ఎంపిక చేశారు.ఆర్చరీ ఉమ్మడి జిల్లా స్థాయి పోటీలను ఎస్జీఎఫ్ ఐ మహబూబ్నగర్ జిల్లా సెక్రెటరీ డాక్టర్ ఆర్ శారద భాయ్ ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి పీడీ పెటా అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు దుమర్ల నిరంజన్ ,పేటా టిఎస్ మహబూబ్నగర్ జిల్లా అధ్యక్షులు బుజగౌని జగన్మోహన్ గౌడ్ ,సీనియర్ వ్యాయామ ఉపాధ్యాయులు వేణు ,రామ్ కళ్యాణ్ జి ,రామ్ చందర్ ,డైరెక్టర్లు ,పి.ఈటిలు పాల్గొని ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ఆర్చరీ జట్టును ఎంపిక చేశారు.బాలుర విభాగంలో 9 మంది ,బాలికల విభాగంలో 5 మందిని రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేశారు. డాక్టర్ ఆర్ శారద భాయ్ మాట్లాడుతూ ,రాష్ట్రస్థాయిలో పథకాలు సాధించాలని ఎంపికైన క్రీడాకారుని క్రీడాకారులను ఆశీర్వదించారు.

# రైతులకు వేరుసెనగ విత్తనం పంపిణీ



నర్వ మండలం రైతు వేదికలో మంగళవారం రోజు మండలంలోని వివిధ గ్రామాల రైతులకు నేషనల్ మిషన్ ఆన్ ఎలిజబుల్ ఫైల్ సీడ్స్ వెరైటీ %+జీ+%32 అనే వేరుసెనగ విత్తనాలను ఏవో అఖిలారెడ్డి ఆధ్వర్యంలో, నర్వ మండల అగ్రికల్చర్ ఏ ఈ ఓలా ఆధ్వర్యంలో మరియు నర్వ మండల కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నర్వ మండల అధ్యక్షులు బీసం చెన్నయ్య సాగర్, డిసిసి జిల్లా జనరల్ సెక్రెటరీ నాగన్న గారి శ్రీనివాస్ రెడ్డి, వివేకవర్ధన్ రెడ్డి, ఉమాపతి, రంగారెడ్డి, నర్సింలు, వివిధ గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

# కాలువపై కల్వర్టు ఎత్తు కాలనీ ప్రజల కష్టాలు.



వనపర్తి, సూర్య న్యూస్ : పట్టణంలో రోడ్డ విస్తరణలో భాగంగా కర్నూలు రోడ్డు వైపు మర్రికుంట రోడ్‌పై పల్లవి రెడ్డి హోటల్ ప్రక్కన నిర్మించిన డ్రైనేజ్ కాల్వ పై కల్వర్టు స్థానికులకు తీవ్ర అసౌకర్యాలు కలిగిస్తోంది. ఈ నిర్మాణం కారణంగా కాలనీలోకి వెళ్లే ప్రధాన రహదారి ఎత్తైక్కడంతో వాహనదారులు, పాదచారులు నిత్యం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ మార్గం ద్వారా వృద్ధులు, విద్యార్థులు, మహిళలు తరచూ రాకపోకలు సాగించాల్సి రావడంతో ప్రమాదాల భయంతో బాధపడుతున్నారు. చిన్నపిల్లలు బడికి వెళ్లేందుకు, వృద్ధులు ఆస్పత్రులకు వెళ్లేందుకు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారని స్థానికులు తెలిపారు. ఈ నేపథ్యంలో కాలనీవాసి బోజ్జి బాబు మాట్లాడుతూ, “ఇదే మా కాలనీకి ప్రధాన మార్గం. కల్వర్టు నిర్మాణం పూర్తయ్యాక మార్గం ఎత్తెక్కిపోవడంతో ఆటోలు, బైక్‌లు ఎక్కలేని పరిస్థితి ఏర్పడింది. వర్షాలు వస్తే మట్టి క్షీణించి ఇంకా ప్రమాదకరంగా మారుతోంది. ర్యాంపు పొడవు పెంచి, బాగా మట్టి వేసి సమతలంగా చేయాలని మేము ఎన్నిసార్లు చెప్పినా ఇప్పటికీ చర్యలు తీసుకోలేదు” అని ఆవేదన వ్యక్తం చేశారు. కాంట్రాక్టర్‌తో పాటు మున్సిపల్ అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా సమస్య యథాతథంగా కొనసాగుతుండటంపై కాలనీ వాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రోడ్డు సమస్యను వెంటనే పరిష్కరించి, ప్రజలకు సహజ రాకపోకలు సాగించేలా చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు. సీసీ రోడ్డు నిర్మించాలని కోరుతున్నారు.

# ప్రభుత్వం పత్తి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలి



నారాయణ పేట జిల్లా ప్రతినిధి సూర్య న్యూస్ : నారాయణపేట జిల్లాలో పత్తి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని అఖిలభారత ఐక్య రైతు సంఘం ఆధ్వర్యంలో జిల్లా అడిషనల్ కలెక్టర్( రెవెన్యూ) ఎస్ శ్రీను వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా అఖిలభారత ఐక్య రైతు సంఘంజిల్లా ప్రధాన కార్యదర్శి బి యాదగిరి మాట్లాడుతూ నారాయణపేట జిల్లాలో అత్యధికంగా పత్తి సాగు చేయడం జరిగింది. వర్షాలు సరిగ్గా కురిసి పంట ఏపుగా పెరిగి పంట చేతికి వచ్చే సమయంలో అధిక వర్షాలకు పూత, పిందె రాలి పంట దిగుబడి సగానికి పడిపోయిందని అన్నారు. చేతికి వచ్చిన పంటను అమ్ముకుందామంటే మార్కెట్లో అత్యధికంగా 7500 నుండి అత్యల్పంగా 4,500 వరకు ధర చెబుతున్న రైతుకు సరాసరి 5500 నుండి 6000 వరకు మాత్రమే ధర వస్తుందన్నారు. దీనితో రైతులు పెట్టిన పెట్టుబడి చేతికి రాక అప్పుల ఊబిలో కూరుకుపోయే పరిస్థితి ఉందన్నారు. రైతుకు కొంతమేర ఊరట ఇవ్వాలంటే ప్రభుత్వం తక్షణమే కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా(సీసీఐ) ద్వారా పత్తి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి తేమశాతం 20 ఉన్న ప్రభుత్వం ప్రకటించిన రూపాయలు 8110/-లకు కొనుగోలు చేయాలన్నారు కార్యక్రమంలో అఖిలభారత ఐక్య రైతు సంఘం ఏఐయుకేఎస్ జిల్లా ఉపాధ్యక్షులు చెన్నారెడ్డి, కొండ నరసింహులు, సహాయ కార్యదర్శి బి నారాయణ, ఉప్పప్ప, నర్సిరెడ్డి నర్సింహులు, చుక్కప్ప తదితరులు పాల్గొన్నారు.

# ఐజ లో ప్రభుత్వ డిగ్రీ కళాశాలను నిర్మించాలి



ఐజ సూర్య న్యూస్ : అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఏబీవీపీ ఐజ శాఖ ఆధ్వర్యంలో ప్రెస్ నోట్ ద్వారా.వారు మాట్లాడుతూ ఐజ మండల పరిధిలో ఉన్నటువంటి 32 గ్రామాల నుంచి మరియు వడ్డేపల్లి మండల పరిధిలో ఉన్న పలు గ్రామాల నుండి విద్యార్థులు చదువుకోవడానికి పట్టణంలో ఉన్నటువంటి ప్రభుత్వ జూనియర్ కళాశాలకు మరియు వివిధ కళాశాలలకు రావడం జరుగుతుంది. అయితే విద్యార్థినిలకు సరైన సమయానికి బస్సు సౌకర్యాలు లేక కళాశాల సమయానికి చేరుకోలేకపోతున్నారు అదేవిధంగా సాయంత్రం వేళలో కళాశాలను వదిలిన తర్వాత రాత్రి 7 గంటల సమయంలో కూడా వారి యొక్క గ్రామాలకు చేరుకోలేక తీవ్ర ఇబ్బందులకి గురవుతున్నారు మరియు కొన్ని గ్రామాలకు బస్సు సౌకర్యాలు లేక విద్యార్థులు చదువుకోవాలని ఒక భావనతో ప్రతిరోజు నడుచుకుంటూ ఆటోల ద్వారా బైక్ ల మీద ఎంతో ఇబ్బందికరంగా రావడం జరుగుతుంది అలాగే బాలికల వసతిగృహం లేనందువలన దూర ప్రాంతాలకు వెళ్లి చదువుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది .కాబట్టి విద్యార్థుల యొక్క భవిష్యత్తును వారి యొక్క చదువులను దృష్టిలో పెట్టుకొని కళాశాలకు సంబంధించినటువంటి బాలికల వసతి గృహాన్ని నిర్మించాలని తెలియజేస్తున్నాను అదేవిధంగా ఏదైతే ఇంటర్మీడియట్ పూర్తి చేసుకున్న విద్యార్థులు డిగ్రీ చదువుకోవడానికి ఇక్కడి నుండి దూర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తుందని పట్టణంలోనే ప్రభుత్వ జూనియర్ కళాశాల మరియు డిగ్రీ కళాశాలకు స్థలాలను కేటాయించడం జరిగింది. కానీ ఇప్పటివరకు ఆ యొక్క సమస్య పైన స్పందించడం లేదు కాబట్టి ఈ విషయాన్ని వెంటనే రాష్ట్ర ప్రభుత్వం ఈ సమస్యల పైన స్పందించి డిగ్రీ కళాశాలను నిర్మించి విద్యార్థుల యొక్క చదువులను వారి భవిష్యత్తులను ముందుకు తీసుకెళ్లే విధంగా చేయవలసిందిగా కోరుతున్నాం అన్నారు. ఈ కార్యక్రమంలో ఐజ నగర సంయుక్త కార్యదర్శి నరేష్ మధు పాల్గొన్నారు.

## ఫిర్యాదుదారులకు, బాధితులకు పోలీసులు న్యాయం చేస్తారనే నమ్మకం, భరోసా కల్పించాలి - రావుల గిరిధర్ ఐపీఎస్.



వనపర్తి టౌన్ సూర్య : వనపర్తి జిల్లా కేంద్రం లోని వనపర్తి పట్టణ పోలీస్‌స్టేషన్ ను వార్షిక తనిఖీలలో భాగంగా వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ సందర్శించి తనిఖీ చేశారు. ముందుగా పోలీస్‌స్టేషన్ చేరుకున్న ఎస్పీ గారికి పోలీసు అధికారులు పూల మొక్కలందజేసి స్వాగతం పలికారు. పోలీసుల గౌరవ వందనం స్వీకరించి పోలీస్‌స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటారు. అనంతరం పోలీస్‌స్టేషన్లో రికార్డ్స్ ను, పరిసరాలను తనిఖీ చేసి పోలీస్‌స్టేషన్ రిసెప్షన్, లాకప్ , మెన్ బ్యారెక్, టెక్నికల్ రూం, పరిసరాలను పరిశీలించారు. పోలీస్‌స్టేషన్ పరిధిలో ఎక్కువగా ఎలాంటి నేరాలు జరుగుతున్నాయి, పెండింగ్ లో ఉన్న కేసులు, దర్యాప్తు వివరాలను వనపర్తి పట్టణ ఎస్సై,హరిప్రసాద్ ను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వనపర్తి డిఎస్పీ, వెంకటేశ్వరరావు, వనపర్తి సీఐ, కృష్ణయ్య, వనపర్తి పట్టణ ఎస్సై, హరిప్రసాద్, డిసిఆర్బి ఎస్సై, తిరుపతి రెడ్డి, వనపర్తి పట్టణ 2వ ఎస్సై, శశిధర్,పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బాల కార్మికతను అరికట్టడం మన బాధ్యత మన అందరి బాధ్యత






ధరూర్ సూర్య న్యూస్ : మండల పరిధిలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో పొలాలలో పనిచేస్తున్న ముగ్గురు బాల కార్మికులను గుర్తించారు. అనంతరం వారిని సంబంధిత జడ్.పి.హెచ్.ఎస్ ఉన్నత పాఠశాలలో చేర్పించారు. అలాగే గట్టు మండలం నల్లగట్టు తాండ గ్రామ పరిధిలో పొలంలో పనిచేస్తున్న ముగ్గురు బాల కార్మికులను డ్రాపౌట్ గుర్తించిన అధికారులు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలు జిల్లా లీగల్ డిఫెన్స్ కౌన్సిల్ సభ్యులు మరియు చైల్డ్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ అధికారులు సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులకు బాలల హక్కుల గురించి మరియు బాల కార్మికుల చట్టాల గురించి అవగాహన కల్పించారు. బాలలతో పని చేయించడం నేరమని, వారి భవిష్యత్తు నాశనం అవుతుందని అన్నారు. బాలల విషయంలో వారిని చదువు వైపు ప్రోత్సహించేందుకు అందరి సహకారం అవసరమన్నారు. పాఠశాల యొక్క సదుపాయాలను మధ్యాహ్నం భోజనంలో నాణ్యతను పరిశీలించి, మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందించాలని తెలిపారు. అనంతరం లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ సభ్యులు విద్యార్థుల డ్రాపౌట్ గురించి ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్స్ రాజేందర్, శ్రీనివాసులు చైల్డ్ వెల్ఫేర్ అధికారులు లక్ష్మీదేవి, దస్తగిరి పాల్గొన్నారు.

# అండర్ 14 కబడ్డీ పాటే నిర్వహణ



మహబూబ్ నగర్ క్రీడలు సూర్య న్యూస్ : డీ ఎస్ ఎ స్టేడియం గ్రౌండ్ మహబూబ్నగర్ జిల్లా లో మంగళవారం అండర్ 14 ఇయర్స్ బాలబాలికల కబడ్డీ ఎస్ జి ఎఫ్ ఐ విభాగంలో టోర్నమెంట్ కం సెలక్షన్స్ నిర్వహించారు. ఇండోర్ స్టేడియం గ్రౌండ్ లో చెస్ పాలమూరు జిల్లా సెలక్షన్స్ అండ్ 14 ఇయర్స్ 17 ఇయర్స్ 19 ఇయర్స్ విభాగములో డాక్టర్ ఆర్ శారద భాయ్ మహబూబ్నగర్ జిల్లా ఎస్జీ ఎఫ్ ఐ సెక్రటరీ ప్రారంభించారు.కబడ్డీ బాలురవిభాగంలో దేవరకద్ర జట్టు ప్రథమ స్థానము ,ద్వితీయ స్థానము మహమ్మదాబాద్ జట్టు నిలిచాయి.బాలికల విభాగంలో అడ్డాకుల జట్టు ప్రథమ ,మహమ్మదాబాద్ మండలం జట్టు ద్వితీయ స్థానంలో నిలిచాయి.చెస్ విభాగంలో ప్రతి విభాగం నుంచి 5 మంది క్రీడాకారులను ఎంపిక చేశారు.అండర్ 14 అండర్ 17 అండర్ 19 ఉమ్మడి జిల్లా స్థాయికి ఎంపిక చేయడం చేశారు.అత్యున్నత ప్రదర్శన కనబరిచిన అండర్ 14 ఇయర్స్ బాలబాలికల కబడ్డీ క్రీడాకారులను పాలమూరు జిల్లా జట్టుకు ఎంపిక చేశారు.ఈరోజు ఉమ్మడి జిల్లా అండర్ 14 ఇయర్స్ కబడ్డీ టోర్నమెంట్ కం సెలక్షన్స్ జోగులాంబ గద్వాల జిల్లా మండలం మద్దూరు లో నిర్వహిస్తారు.ఈ కార్యక్రమంలో మహబూబ్నగర్ ఎస్ జి ఎఫ్ ఐ డాక్టర్ ఆర్ శారదాబాయి,పిడి పేట అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు దుమర్ల నిరంజన్ ,పేట టీ ఎస్ పాలమూరు జిల్లా అధ్యక్షులు బుజగౌని జగన్మోహన్ గౌడ్ ,సీనియర్ ఫిజికల్ డైరెక్టర్లు వేణు ,రామ్ కళ్యాణ్ జి,రామచందర్ ,రమేష్ బాబు ,రాజవర్ధన్ రెడ్డి ,రవి నాయక్ ,శంకర్ నాయక్ ,మేరీ పుష్ప ,పై ఈ టీ లు పాల్గొని ఎంపికైన క్రీడాకారులను పాలమూరు జిల్లా కు పథకాలు సాధించాలని క్రీడాకారులకు శుభాభినందనలు తెలిపారు.

# జాతీయ వాలీబాల్ ప్లేయర్ అనన్య శ్రీని అభినందించిన సీఎం రేవంత్ రెడ్డి....



నర్వ సూర్య న్యూస్: నర్వ మండలం రాయికోడ్ గ్రామానికి చెందిన జాతీయ వాలీబాల్ ప్లేయర్ పుల్లారి అనన్య శ్రీ ని సీఎం రేవంత్ రెడ్డి అభినందించారు. మంగళవారం జూబ్లీహిల్స్ లోని ఆయన నివాసంలో క్రీడానివాసంలో క్రీడల మంత్రి వాకిటి శ్రీహరి ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. సీఎం రేవంత్ రెడ్డి అనన్య శ్రీని శాలువతో సత్కరించారు. అనంతరం అనన్యకి అభినందనలు తెలిపారు సీఎం రేవంత్ రెడ్డి. ఈ సందర్భంగా అనన్య సాధించిన సీనియర్ నేషనల్ గోల్డ మెడల్, ఎఫ్ఎయూ వరల్డ్ యూనివర్సిటీ మెడల్స్ ని సీఎం రేవంత్ రెడ్డికి చూపించారు అనన్య. భవిష్యత్ లో మరిన్ని విజయాలు సాధించి జిల్లాకు, రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని సీఎం రేవంత్ రెడ్డి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ అనన్య కుటుంబ సభ్యులు పుల్లారి ఆనంద్,వరలక్ష్మీ, ఆధిత్య, సౌందర్య పాల్గొన్నారు.

# మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి ఎన్. బీ.రత్నం



పాలమూరు సూర్య న్యూస్: విద్యార్థులు యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని అడిషనల్ ఎస్పీ యన్.వి రత్నం అన్నారు. మంగళవారం నగరంలోని ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రాంగణంలో ఏర్పాటుచేసిన “ప్రజా భద్రత – పోలీసు బాధ్యత” అవగాహనా కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు చదువుతోపాటు చట్టపరమైన, సామాజిక అంశాలపై అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. మత్తు పదార్థాలకు అలవాటైన యువత భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. మహబూబ్ నగర్‌ను మత్తు పదార్థాల రహిత జిల్లాగా తీర్చిదిద్దడం లక్ష్యమని పేర్కొన్నారు. డ్రగ్ల ఉత్పత్తి, సరఫరా, అమ్మకాల సమాచారాన్ని కంట్రోల్ రూమ్ నంబర్ 8712659360 కు తెలియజేయాలని కోరారు.మోసపూరిత లింకులు, సందేశాలకు స్పందించవద్దని, సైబర్ హెల్ప్‌లైన్ 1930 నంబర్‌ను తెలియజేశారు.సురక్ష పోలీస్ కళాబృందం సభ్యులు పాటల ద్వారా అవగాహన సందేశాలు అందించారు.కార్యక్రమంలో రూరల్ ఎస్ఐ కృష్ణాజీ, కళాశాల అధ్యాపకులు, ఏ హెచ్. టి. యు.టీమ్, షీ టీమ్, సురక్ష పోలీస్ కళాబృందం సభ్యులు పాల్గొన్నారు.

## మరికల్ కూడలిలో పరిశుభ్రం. - గ్రామ కార్యదర్శి శ్యాంసుందర్ రెడ్డి.



**మరికల్ సూర్య న్యూస్:** మరికల్ మండల కేంద్రంలో మంగళవారం ఉదయం గ్రామ కార్యదర్శి శ్యామ్ సుందర్ రెడ్డి ఆధ్వర్యంలో మరికల్ ఇందిరా గాంధీ చౌరస్తాలో ఉన్నటువంటి చెత్తాచెదారాన్ని పరిశుభ్రంగా చేసి గ్రామంలో కూడా అన్ని కాలనీలు శు భ్రంగా ఉండే విధంగా చూడాలని కార్యదర్శి గ్రామపంచాయతీ సిబ్బందిని ఆదేశించారు. ఈ విషయమై వారు మాట్లాడుతూ మరికల్ మండల కేంద్రంలో ప్రతి ఒక్కరు కూడా చెత్తాచెదారం బయట పాడేయకుండా గ్రామపంచాయతీ వాహనంలో వేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. అదేవిధంగా కాలనీవాసులు తమ కాలనీలను శుభ్రంగా ఉంచుకునే విధంగా చర్యలు తీసుకోవాలని వారు కోరారు. మండల కేంద్రం లో కార్యదర్శి శ్యాంసుందర్ రెడ్డి ఆధ్వర్యంలో సమస్యలు లేకుండా అన్ని విధాలుగా సహకరించడం పై గ్రామస్తులు ఆయనను అభినందించారు.

## రైతుల్లో ఆందోళన - పెద్ద చెరువు విస్తరణపై అభ్యంతరాలు



**ఊట్కూర్ సూర్య న్యూస్ :** ఊట్కూర్ మండల కేంద్రంలోని పెద్ద చెరువు విస్తీర్ణం పెంచే చర్యలపై స్థానిక రైతులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. చెరువు విస్తరణ పేరుతో తమ వ్యవసాయ భూములు నష్టపోయే ప్రమాదం ఉందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రైతులు మాట్లాడుతూ, చెరువు విస్తరణ అవసరమైతే ప్రస్తుత చెరువు అంతర్భాగంలోనే చేపట్టాలని, బయట ప్రాంతాలపై విస్తరించకూడదని అభిప్రాయపడ్డారు. లేదంటే చిన్నా పెద్దా రైతులు తమ భూములు, పంటలు కోల్పోయే పరిస్థితి ఏర్పడుతుందని తెలిపారు. ఈ నేపథ్యంలో కోరం శివరాజ్ రెడ్డి, శంకర్, రైతులు తదితరులు కలిసి మంగళవారం మండల తహసీల్దార్ చింత రవికి వినతిపత్రం అందజేశారు. రైతుల అభ్యంతరాలను పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని వారు అధికారులను కోరారు.

## క్లాస్మేట్ క్లబ్ చే 8వ తరగతి విద్యార్థులకు ఎన్ఎంఎంఎస్ బుక్స్ పంపిణీ




**లింగాల, సూర్య న్యూస్:** మండల కేంద్రమైన లింగాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థులకు ఎన్ఎంఎంఎస్ స్టడీ మెటీరియల్ ను మంగళవారం మండల విద్యాధికారి బషీర్ అహ్మద్ పంపిణి చేశారు. సందర్భంగా ఎంఈఓ బషీర్ అహ్మద్ మాట్లాడుతూ ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులు వారి ఉన్నత విద్యను కొనసాగించడానికి కేంద్ర ప్రభుత్వం అందించే ఒక స్కాలర్‌షిప్ పథకం నేషనల్ మీన్స్-కమ్-మెరిట్ స్కాలర్‌షిప్ (ఎన్ఎంఎంఎస్ ) అన్నారు. ఈ పథకం కింద, 8వ తరగతి విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు ఇస్తారన్నారు. ఈ ఎంట్రెన్స్ టెస్ట్ లో క్వాలిఫై అయిన 8వ తరగతి విద్యార్థులకు కేంద్ర ప్రభుత్వం నిర్వహించే ప్రతిభా అన్వేషణ పరీక్ష ద్వారా ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. 9వ తరగతి నుండి 12వ తరగతి వరకు ఈ స్కాలర్షిప్ పథకం వర్తిస్తుందని, 60 వేల రూపాయలు ఇస్తారన్నారు. విద్యార్థులు బాగా చదువుకొని అర్హత పరీక్షలో ప్రతిభ చాటుకోని ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి బషీర్ అహ్మద్, పాఠశాల ఇన్చార్జి హెచ్ఎం శ్రీనివాస్ రెడ్డి,సీనియర్ ఉపాధ్యాయులు వెంకటేశ్వర శర్మ,శంకరయ్య, పురుషోత్తం, పీడీ వసంత్ కుమార్ యాదవ్, రమేష్, శేఖర్, రామచంద్రయ్య, ధరమ్ సింగ్, శివకుమార్, రాజు, సురేష్, శ్రావణ్ కుమార్, చిన్నయ్య,శశికళ,చంద్రకళ, మహేశ్వరి, షమీనా బేగం, యాదమ్మ ,సుజాత, రహిమ బేగం,ఫర్హాన బేగం పాల్గొన్నారు.

## ఘనంగా బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడి జన్మదిన వేడుకలు



**మక్తల్ సూర్య న్యూస్ :** పట్టణ కేంద్రంలోని మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి నివాసంలో బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు చిన్న హనుమంతు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అధ్యక్షుడికి కేక్ కట్ చేసి జన్మదిన శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మేరా యువభారత్ ఆధ్వర్యంలో బ్లాక్ లెవెల్ స్పోర్ట్స్ మీట్

### - క్రీడల వల్ల ఏకాగ్రత, లక్ష్యాలు నెరవేరుతాయి.. - కోడేరు ఎస్సై జగదీశ్వర్




**కోడేరు, సూర్య న్యూస్ :** మేరా యువ భారత్ ఆధ్వర్యంలో కోడేరు మండల కేంద్రంలో గల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బ్లాక్ లెవెల్ స్పోర్ట్స్ మీట్ నిర్వహించారు. ఇది మినిస్ట్రీ ఆఫ్ యూత్ అఫైర్స్ అండ్ స్పోర్ట్స్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో, గ్రామీణ యువతలో గల నైపుణ్యాలను వెలికి తీయుట కొరకు మేరా యువ భారత్ సంస్థ ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా కేంద్రం నుండి కార్యక్రమాలు నిర్వహిస్తున్నదని, ఆ సంస్థ జిల్లా యూత్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ రాజేందర్ గౌడ్ అన్నారు. కళాశాలలో వాలీబాల్, కబడ్డీ, షార్ట్ పుట్, 100 మీటర్స్ రన్, పోటీలను బాలికల, మరియు బాలుర విభాగంలో నిర్వహించి, స్థానిక ఎస్సై జగదీశ్వర్ ముఖ్యఅతిథిగా హాజరు కాగా కళాశాల ప్రిన్సిపాల్ బగవేణి నరసింహులు అధ్యక్షతన కార్యక్రమం నిర్వహించి, ఈవెంట్లలో గెలిచిన విజేతలకు ప్రథమ, ద్వితీయ బహుమతులను మరియు సంస్థ సర్టిఫికెట్లను కోడేరు ఎస్సై జగదీశ్వర్ ప్రధానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి క్రీడాకారుడు గేమ్ గెలవడానికి ఒక గోల్ నిర్ణయించుకుంటాడని, మరియు ఏకాగ్రతతో క్రీడలలో రాణించినప్పుడే విజేతగా నిలుస్తాడని, అదేవిధంగా విద్యార్థులు చదువులలో కూడా ఒక లక్ష్యం, ఏకాగ్రతతో చదవడం, మంచి నడవడికను ఏర్పాటు చేసుకోవడం వలన జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకుంటారని అన్నారు. అదే సందర్భంలో సంస్థ ప్రోగ్రాం కోఆర్డినేటర్ రాజేందర్ గౌడ్ వివేకానంద జీవితం నేటి యువతరానికి స్ఫూర్తిదాయకమని ఆయన జీవితంలోని ప్రధాన ఘట్టాలను విద్యార్థులకు వివరించారు. మేరా యువ భారత్ కోఆర్డినేటర్ ఎస్సై జగదీశ్వర్ ను ఘనంగా సన్మానించారు. విద్యార్థులకు అల్పాహారం అందించారు. ఈ కార్యక్రమంలో క్రీడలు నిర్వహించిన ఇన్చార్జ్ పిడి బొజ్జ్యా నాయక్, నాగుల్ మీరా, అధ్యాపకులు పద్మావతమ్మ, వెంకట్ దాస్, రమేష్, ప్రవీణ్, రఫిక్ పాషా, వెంకన్న, రవి నాయక్, బోధనేతర సిబ్బంది వంశీకృష్ణ, బాల నారాయణ, విద్యార్థులు పాల్గొన్నారు.

## రైతుల అభ్యున్నతే కేంద్ర ప్రభుత్వ లక్ష్యం

### - జోగులాంబ గద్వాల జిల్లా మాజీ బీజేపీ అధ్యక్షులు రామచంద్రారెడ్డి



**ఐజ సూర్య న్యూస్ :** అయిజ పట్టణంలోని తెలంగాణ చౌరస్తా వద్ద ఉన్న రైతు ఉత్పత్తిదారుల సంస్థ సెంటర్‌లో కేంద్రం ప్రభుత్వం ఉచితంగా అందించే పల్లిల విత్తనాల పంపిణి కార్యక్రమంలో పాల్గొని, వారు మాట్లాడుతూ రైతులందరూ కలిసి ఎఫ్ బి ఓ (రైతు ఉత్పత్తిదారుల సంస్థ) లుగా ఏర్పడి, కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నేషనల్ మిషన్ ఆన్ ఎడిబుల్ ఆయిల్స్ (ఎన్ఎంఈఓ) పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం ఎన్ఎంఈఓ పథకం ద్వారా రైతులకు ఉచితంగా పల్లి విత్తనాలు (టీఏజి 24 కె61 వెరైటీ) అందజేస్తోందని తెలిపారు. ఈ వెరైటీ విత్తనాల్లో దాదాపు 60% పంట అధికంగా ఉంటుంది, అయిజ మండల పరిధిలో ఈ పథకం కింద 1250 మంది రైతులకు, ప్రతి రైతుకి 60 కేజీల చొప్పున విత్తనాలు పంపిణీ చేయబడుతున్నాయని వివరించారు. మొత్తం 1250 ఎకరాల భూభాగానికి సరిపడా విత్తనాలను సరఫరా చేయడం జరుగుతుంది అని వారు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం రైతుల ఆదాయం పెంపుదలకై ఎల్లప్పుడూ కృషి చేస్తోంది. రైతులు కలిసి ఎఫ్ పి ఓ లుగా ఏర్పడితే భవిష్యత్తులో కేంద్రం ప్రభుత్వ ఎన్నో పథకాల ప్రయోజనాలను మరింతగా పొందవచ్చు. రైతులు కేవలం రూ.1100 చెల్లించి ఉత్పత్తిదారుల సంఘంగా నమోదు చేసుకుంటే, మార్కెటింగ్, విత్తన సరఫరా, డ్రిప్, స్ప్రింక్లర్స్, గోడౌన్స్, కోల్డ్‌స్టోరేజీలు తదితర ఎన్నో కేంద్రం ప్రభుత్వంపథకాలు భవిష్యత్తులో వస్తాయిఅని మరియు ధర స్థిరీకరణ వంటి అనేక ప్రయోజనాలు లభిస్తాయి అని అన్నారు అదేవిదంగా ఈ రకం పల్లి విత్తనాలు అధిక వర్షాలకూ, లోటు వర్షాలకూ తట్టుకునే సామర్థ్యం కలిగి ఉంటాయి. రైతులు ఈ వెరైటీని విస్తృతంగా సాగు చేస్తే మంచి ఆదాయం పొందగలరు. ఆరోగ్యపరంగా కూడా ఇవి ప్రయోజనకరం. సేంద్రియ ఎరువులు వాడడం వలన క్యాన్సర్ వంటి వ్యాధులను దూరం ఉంచడంలో కూడా ఇవి సహాయపడతాయి. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రైతుల సంక్షేమం కోసం తీసుకొస్తున్న పథకాలు దేశవ్యాప్తంగా వ్యవసాయ రంగంలో విప్లవాత్మక మార్పులు తెస్తున్నాయి. రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకుని అభివృద్ధి దిశగా ముందుకు సాగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అయిజ పట్టణ అధ్యక్షులు కంపాటి భగత్ రెడ్డి, కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేడికొండ భీమ్ సెన్ రావు, చిన్న శంకరయ్య, జిల్లా కౌన్సిల్ మెంబర్ ప్రదీప్ కుమార్, అయిజ పట్టణ ఉపాధ్యక్షులు బెల్లంకొండ నాగరాజు, ఖుషి, భీముడు, జి.రాజు, మల్లిఖార్జున్ రెడ్డి, వెంకటేష్, రైతులు సిబ్బంది పాల్గొన్నారు.

## ధన ధాన్య కృషి యోజనలో నారాయణపేట జిల్లాకు చోటు ం బీజేపీ శ్రేణుల ఆనందం

### - ఊట్కూర్‌లో మోదీ, డీకే అరుణ చిత్రపటాలకు పాలాభిషేకం ం రైతు సంక్షేమానికి కట్టుబడి ఉన్న కేంద్ర ప్రభుత్వం అని నేతల వ్యాఖ్యలు



**ఊట్కూర్ సూర్య న్యూస్ :** ప్రధానమంత్రి ధన ధాన్య కృషి యోజన పథకంలో తెలంగాణ రాష్ట్రం నుండి నాలుగు జిల్లాలు ఎంపిక కావడంతో బీజేపీ శ్రేణులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో మంగళవారం, ఊట్కూర్ మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో బీజేపీ మండల అధ్యక్షులు చంద్రశేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, రాష్ట్ర నాయకురాలు డీకే అరుణ చిత్రపటాలకు ఘనంగా పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు మాట్లాడుతూ ం కేంద్ర ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తోందని, ధన ధాన్య కృషి యోజన ద్వారా రైతులు ఆర్థికంగా మరింత బలోపేతం అవుతారని పేర్కొన్నారు. నారాయణపేట జిల్లాలో వ్యవసాయ రంగంలో ఈ పథకం ద్వారా గణనీయమైన అభివృద్ధి సాధ్యమవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. నాయకులు మాట్లాడుతూ ం రైతు ఆధారిత పథకాల అమలు ద్వారా గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు బలమైన పునాది వేస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలోని రైతు కుటుంబాలు ఈ పథకం ద్వారా ప్రోత్సాహం పొందుతాయని, రైతుల ఆదాయం పెరుగుతుందని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో జిల్లా వాణిజ్య సెల్ కన్వీనర్ కృష్ణయ్య గౌడ్, మాజీ ఎంపీటీసీ సభ్యులు దొబ్బలి హనుమంతు, బీజేపీ ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి గోపాల్, మాజీ మండల అధ్యక్షులు గజలపోళ్ళ రమేష్, సీనియర్ నాయకులు కురువ ఆశప్ప, లక్ష్మణ్, శంకర్ గౌడ్, రణవీర్, శాంతు గౌడ్, తార కృష్ణ, గోవర్ధన్ గౌడ్, అశోక్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అండర్ 14 17 క్రీడాకారులకు నగదు బహుమతి అందజేసిన సూర్యచంద్ర ఫౌండేషన్ అధినేత ఎస్. సూర్యమోహన్ రెడ్డి



**మరికల్ సూర్య న్యూస్:** మరికల్ మండల కేంద్రంలో జిల్లా పరిషత్ హైస్కూల్లో 69వ పాఠశాలల జిల్లాస్థాయి అండర్ 14 కబడ్డీ పోటీలు నిర్వహించడం జరిగింది కబడి పోడిలో గెలుపొందిన వారికి సూర్యచంద్ర ఫౌండేషన్ అధినేత ఎస్ సూర్య మోహన్ రెడ్డి నగదు బహుమతులు ఇవ్వడం జరిగింది. మొదటి బహుమతి 3016 రెండో బహుమతి 2016 బాలికల టీం కి రెండు ప్రైజులు బారుల టీమ్ కు రెండు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ సూర్య మోహన్ రెడ్డి మాట్లాడుతూ క్రీడలు ఆడటం వల్ల శారీరక ఎదుగుదలతో పాటు ప్రతి ఒక్కరు ఎంత ఉత్సాహంగా ఉంటారు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మరికల్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హరీష్ కుమార్. ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు జి చెన్నయ్య టైసన్ రఘు రఘుపతి రెడ్డి జంగిడి రవి ఫయాజ్ జడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు ఎంఈఓ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి యోగా పోటీల్లో ప్రతిభ చాటడం అభినందనీయం





**పాలమూరు సూర్య న్యూస్:** ఈ నెల తేదీ 9 నుండి 12 వరకు కర్ణాటక రాష్ట్రం మైసూరులోని శ్రీ గణపతి సచ్చిదానంద స్వామి ఆశ్రమంలో నిర్వహించిన జాతీయ స్థాయి యోగా ఛాంపియన్షిప్ పోటీల్లో పాల్గొని ప్రతిభ చాటడం అభినందనీయమని జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్షులు ఎన్పీ.వెంకటేష్, ఉమ్మడి జిల్లా యోగ అసోసియేషన్,ఎస్ జి ఎఫ్ కార్యదర్శులు ఆర్. బాలరాజు, శారదాబాయి, భారత్ వికాస్ పరిషత్ కార్యదర్శి రామచందర్ అన్నారు. మంగళవారం కరాటే వెంకటేష్ ను ప్రత్యేకంగా అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. భవిష్యత్తులోను జాతీయ అంతర్జాతీయ రానించాలని, యోగ ఆవశ్యకతను చాటి చెప్పాలని ఆకాంక్షించారు. 35 నుండి 45 సంవత్సరాల మధ్య వయసు గ్రూపు లో జరిగిన యోగ పోటీల్లో సత్తా చాటిన జిల్లాకు చెందిన కోట కదిర కరాటే వెంకటేష్ ను అభినందించిన వారిలో వ్యాయామ ఉపాధ్యాయ సంఘం అధ్యక్ష కార్యదర్శులు జగన్మోహన్ రెడ్డి ధూమర్ల నిరంజన్ వేణుగోపాల్ ఉన్నారు.

## వనపర్తి బాలికల జూనియర్ కళాశాలలో ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్



**వనపర్తి ప్రతినిధి సూర్య న్యూస్ :** ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల విద్యార్థినులకు మెరుగైన సౌకర్యాలు కల్పించా లని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. కళాశాలలో నిర్మాణానికి నోచుకొని వినియోగించకుండా ఉన్న మరుగుదొడ్లను వినియోగంలోకి తీసుకురావాలని కళాశాల ప్రిన్సిపాల్ కు సూచనలు చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల విద్యార్థినులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. కళాశాలలో కొందరు విద్యార్థులను బయట కింద కూర్చోబెట్టడంపై అసహనం వ్యక్తం చేసిన కలెక్టర్, విద్యార్థినులను తరగతి గదిలోనే కూర్చోబెట్టాలని సూచించారు. మరుగుదొడ్లు, తరగతి గదుల విషయంలో విద్యార్థినులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా అదనపు తరగతి గదుల నిర్మాణం గురించి సిబ్బంది కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, నిర్మాణానికి ఎంత ఖర్చవుతుందని అంశంపై ఈడబ్ల్యుఐడీసీ ఇంజనీరింగ్ అధికారులతో కలెక్టర్ ఆరా తీశారు. కళాశాల ప్రిన్సిపల్, ఇంజనీరింగ్ అధికారులు, సిబ్బంది, తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

## ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలి మండల విద్యాశాఖాధికారి బషీర్ అహ్మద్



**లింగాల,సూర్య న్యూస్:** బాధ్యతలను విస్మరించకుండా పనిచేస్తూ ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని మండల విద్యాశాఖ అధికారి బషీర్ అహ్మద్ సూచించారు. మంగళవారం మండల పరిధిలోని దత్తారం, జీలుగు పల్లి పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ప్రతి తరగతిలో విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించారు. అదేవిధంగా రాబోయే ఎస్ఎ-1 పరీక్షలకు విద్యార్థులను సంసిద్ధం చేయాలని సూచించారు. ఎఫ్ఏ-2 మార్కులను ఆన్లైన్లో నమోదు చేయాలని అన్నారు. 100% ఎఫ్ఆర్ఎస్ నమోదు చేయాలని ఆదేశించారు. టీచింగ్ డైరీ పైన ఉపాధ్యాయులకు తగు సూచనలు సలహాలు ఇచ్చారు.పాఠశాలకు సంబంధించినటువంటి అన్ని రికార్డులను పద్ధతి ప్రకారం అమలు పరచాలన్నారు. అదేవిధంగా మధ్యాహ్న భోజన పథకం సక్రమంగా అమలయ్యే విధంగా చూడాలని ఆదేశించారు. మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని ప్రధానోపాధ్యాయులకు, వంట ఏజెన్సీ కు సూచించారు.

# మరికల్ మండలంలో కలెక్టర్ విస్తృత పర్యటన

## - అభివృద్ధి పనుల పరిశీలన, సమీక్ష అధికారుల పై కలెక్టర్ ఆగ్రహం



**మరికల్ సూర్యన్యూస్:** మరికల్ మండలంలో జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మంగళవారం విస్తృత పర్యటన చేశారు. ఈసందర్భంగా మండలంలో కొనసాగుతున్న పలు అభివృద్ధి పనులను పరిశీలించారు. మరికల్ మండల కాంప్లెక్‌లో జరిగిన పంచాయతీ కార్యదర్శులతో మండలంలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనుల పై సమీక్షించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలలో మండలం వెనకబడి ఉండటంపై అసహనం వ్యక్తం చేశారు. గ్రేండింగ్ పూర్తయిన ఇండ్ల నిర్మాణ పనులను వెంటనే ప్రారంభించాలని ఆదేశించారు. ఇండ్ల నిర్మాణాలలో మండల పనితీరు మెరుగు పర్చేందుకు అధికారులు, సిబ్బంది సమన్వయంతో ముందుకు సాగాలన్నారు. అనంతరం కలెక్టర్ మండలంలోని తీలేరు గ్రామంలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించారు. నిర్మాణ పనులను వేగిరం చేయించాలని అధికారులకు సూచించారు. దశల వారీగా ఇండ్ల బిల్లుల చెల్లింపు జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. అయితే లబ్ది దారుల ఆధార్ అప్ డేట్ లేనందున కొందరికి డబ్బులు చెలించడం ఆలస్యం అవుతున్నాయని తెలపగా ఆధార్ అప్ డేట్‌లబ్ధిదారులను బ్యాంక్ కు తీసుకెళ్లి ఎంపీసిఎస్ ఫార్మ్ అందజేయాలనీ హౌజింగ్ పీడీ శంకర్ కు ఆమె సూచించారు. గ్రామంలో పారిశుద్ధ్య పనులపై నిర్లక్ష్యం వహించరాదని, పంచాయతీ సెక్రటరీలు ఉదయం 8 గంటల లోపు విధులకు హాజరైనప్పుడే గ్రామాలు పరిశుభ్రంగా ఉంటాయన్నారు. ప్రతిపంచాయతీ సెక్రటరీ సమయపాలన పాటించాలని లేకపోతే చర్యలు తప్పవని హెచ్చరించారు. పరిశుద్ధ కార్యక్రమాలపై నిర్లక్ష్యం చేసిన కార్యదర్శులపై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని ఎంపీడీవోను కలెక్టర్ ఆదేశించారు. పంచాయతీ కార్యదర్శులకు తమతమ గ్రామాల పై పూర్తిస్థాయి అవగాహన ఉండాలని, గ్రామాభివృద్ధిలో పంచాయతీ కార్యదర్శులు ముఖ్యపాత్రఅని చెప్పారు. మండల కాంప్లెక్స్‌లో మొక్కలు నాటకపోవడంపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. వర్షాలు కురుస్తున్నాయని ఇప్పుడే మొక్కలు నాటాలని సూచించారు. అనంతరం గ్రామంలోని హెల్త్ సబ్ సెంటర్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. సబ్ సెంటర్‌లో పని చేస్తున్న మొత్తం సిబ్బంది వివరాలను అడిగి తెలుసుకున్నారు.గతనెలజరిగిన ప్రసవాల వివరాలు, ఈడీడీ నమోదును పరిశీలించారు. ప్రభుత్వ దవాఖానాలలోనే ప్రస వాలు చేసుకునే విధంగా గర్భిణీలకు అవగాహన కల్పించాలని తెలిపారు. శ్యామ్ మ్యామ్ పిల్లలు ఎంతమంది ఉన్నారని? పాఠశాలలో విద్యార్థులకు వైద్య పరీక్షలు చేసేందుకు వెళ్తున్నారా? లేదా? అనిఏఎన్ఎం లను ప్రశ్నించారు.

**భారత్ మాల పై** ఆరా : భారత్ మాలలో భాగంగా మరికల్ కు సంబంధించి ఎంత మంది భూములను కోల్పోతున్నారని, వాటి వివరాలపై కలెక్టర్ ఆరా తీశారు. భూములు కోల్పోయిన వారిలో ఎంతమంది ద్వారా అక్విటెన్స్ తీసుకున్నారని తహసీల్దార్ ను ప్రశ్నించగా, ఇంకా పెండింగ్ లో ఉన్నాయని తెలిపిన తహసిల్దార్ పై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇకపై అత్యవసరం పరిస్థితులలోనే సిబ్బందికి సెలవులు ఇవ్వాలని ఆదేశించారు. భూభారతి లో ఎన్ని దరఖాస్తులు వచ్చాయి? వాటిలో ఎన్ని క్లియర్ చేశారు ఇంకా ఎన్ని పెండింగ్ లో ఉన్నాయి ? అని పెండింగ్ దరఖాస్తులను త్వరగా క్లియర్ చేయాలని ఆదేశించారు. తహసీల్దార్ పరిధిలో ఉన్నవాటిని వెంటనే క్లియర్ చేసి వెంటనే పంపాలని ఆదేశించారు.

# పిల్లల పత్తి చేలకు తీసుకువెళ్తే కేసులు నమోదు చేస్తాం

## - 8 వాహనాలలో పత్తి చేలకు తరలిస్తుండ గా 22 మంది పిల్లల విముక్తి - ఎస్సై బినరేష్



**తెలకపల్లి సూర్య న్యూస్ :** బడి ఈడు కలిగిన పిల్లలు పాఠశాలలో ఉండాలి తప్ప పత్తి చేలలో ఉండరాదని తెలకపల్లి ఎస్సై నరేష్. అన్నారు. మంగళవారం తెలకపల్లి మండల పరిధిలోని గౌరెడ్డి పల్లి గ్రామ సమీపంలో వాహనాలలో పిల్లలను తరలిస్తుండగా జిల్లా బాలల హక్కుల పరిరక్షణ కమిటీ, పోలీస్ శాఖ, విద్యాశాఖ, చైల్డ్ హెల్ప్ లైన్, కోనేరు స్వచ్ఛంద సంస్థ, ఆధ్వర్యంలో వాహనాలను తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ఎస్సై నరేష్ మాట్లాడుతూ విద్యార్థులను పత్తి చేలకు తరలిస్తే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.18 సంవత్సరాల లోపు పిల్లలు పాఠశాలలో ఉండాలి తప్ప పత్తి చేలలో ఉండరాదని , వారి యొక్క బంగారు బాల్యం తుంచి వెయ్యరాదు, నేటి బాలలే రేపటి పౌరులు గా ఎదగాల్సిన విద్యార్థులు ఉన్నత చదువులు చదివి మంచి ఉద్యోగాలు సంపాదించాలని కోరారు. అనంతరం కొల్లాపూర్ మండలం మొల్ల చింతలపల్లి, నార్లాపూర్, ముక్కిడి గుండం, పెద్ద కొత్తపల్లి మండలం సాతాపూర్, లింగాల మండలం అంబటిపల్లి గ్రామాలలో బడి మధ్యలో మానివేసిన, మరియు స్థానిక జిల్లా ఉన్నత పాఠశాలలో చదువుతున్నటువంటి విద్యార్థులు ప్రైవేటు 8 బుల్లోరా వాహనాలలో 22 మంది పిల్లలను పత్తి చేలకు తరలిస్తుండగా గౌరెడ్డిపల్లి గ్రామ సమీపంలో వాహనదారులకు విద్యార్థులకు కౌన్సెలింగ్ నిర్వహించి వారి వారి పాఠశాలలకు పంపించడం జరిగింది, అదేవిధంగా వాహనదారులు పిల్లలను అక్రమ రవాణా చేస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. తల్లిదండ్రులకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పోలీస్ శాఖ ఎస్సై నరేష్. విద్యాశాఖ మండల విద్యాధికారి శ్రీనివాసరెడ్డి. డి సి పి యు, యూనిట్ డి సి పి ఓ శ్రీశైలం, మధుబాబు, చైల్డ్ హెల్ప్ లైన్ 1098 కేస్ వర్కర్ ప్రమీల. కోనేరు ఎన్జీవో స్వచ్ఛంద సంస్థ ప్రాజెక్టు కోఆర్డినేటర్ ఆంజనేయులు ఏరియా కోఆర్డినేటర్లు శ్రీనివాస్ యాదవ్ ,జాకీర్ హుస్సేన్, కల్పన , తెలకపల్లి పోలీస్ కానిస్టేబుల్ వెంకటేష్, శ్రీను, తదితరులు ఉన్నారు.

# వనపర్తి జిల్లాలో పండించే వేరుశనగరకు మంచి డిమాండ్ ఉన్నది

## - జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి



**పెద్ద మందడి సూర్య న్యూస్ :** వనపర్తి వేరుశనగ పంటకు మార్కెట్లో మంచి డిమాండ్ ఉందని, వరి పంటతో పోల్చితే వేరుశనగ వేయడం ద్వారా తక్కువ పెట్టుబడి తో మంచి లాభాలను పొందవచ్చని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు.మంగళవారం పెద్దమందడి మండల పరిధిలోని బలిజపల్లి గ్రామ రైతు వేదికలో జిల్లా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో జాతీయ నూనె గింజల ఉత్పత్తి పథకం కింద వేరుశనగ రైతులకు సబ్సిడీ వేరుశనగ విత్తనాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కలెక్టర్ హాజరై రైతులకు సబ్సిడీ కింద కదిరి లేపాక్షి రకం వేరుశనగ విత్తనాలను అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ అక్కడికి వచ్చిన పలువురు వేరుశనగ రైతులతో మాట్లాడి పంట పెట్టుబడికి అయ్యే ఖర్చు వివరాలను పూర్తయిన తర్వాత వచ్చే దిగుబడి వివరాలను తెలుసుకున్నారు. కలెక్టర్ మాట్లాడుతూ వరి పంటతో పోల్చితే వేరుశనగ వేయడం ద్వారా తక్కువ పెట్టుబడి తో మంచి లాభాలను పొందవచ్చని చెప్పారు. కాబట్టి రైతులు పంట మార్పిడి విధానాలను అవలంబించాలని ఎప్పుడూ ఒకే రకం పంట కాకుండా నూనె గింజలను కూడా ఉత్పత్తి చేయాలని సూచించారు. వేరుశనగ నూనె గింజలకు మార్కెట్లో మంచి డిమాండ్ ఉందని తెలిపారు. ముఖ్యంగా వనపర్తి వేరుశనగకు అఫ్లో టాక్సిన్ అనే శిలింధ్రం లేకపోవడం వల్ల డిమాండ్ ఎక్కువగా ఉంటుందని అన్నారు. ఇప్పుడు ప్రభుత్వం అందజేస్తున్న ఈ సబ్సిడీ వేరుశనగ విత్తనాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. సబ్సిడీ విత్తనాలను పొందిన రైతులు పంట ఉత్పత్తి అయిన తర్వాత పెద్దమందడి ఎఫ్ పి ఓ కొనుగోలు చేయడం జరుగుతుందని చెప్పారు. సబ్సిడీ ద్వారా ఈ విత్తనాల పంపిణీ కార్యక్రమం తో ఎకరానికి రైతులకు రూ. 10 వేల పెట్టుబడి తగ్గుతుందని చెప్పారు. కాబట్టి రైతులు ఈ ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని వేరుశనగ ద్వారా మంచి దిగుబడిని సాధించాలని కలెక్టర్ సూచించారు. పంట ఉత్పత్తి విషయంలో రైతులకు వ్యవసాయ శాఖ తరపున శిక్షణ కూడా ఇవ్వడం జరుగుతుందని తెలియజేశారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి ఆంజనేయులు గౌడ్, తహసిల్దార్ పాండు నాయక్, ఎంపీడీవో, ఏ డి ఏ ఓ, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## విలేకరులు కావలెను

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య లో
పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు

మహబూబ్‌నగర్ జిల్లా : హన్వాడ, భూత్పూర్, కౌకుంట్ల, మిడ్జిల్, జడ్చర్ల, రాజాపూర్, మూసాపేట
వనపర్తి జిల్లా : వనపర్తి, రూరల్, కొత్తకోట, అమరచింత, పాన్‌గల్, ఖిల్లఘణపురం,
నాగర్‌కర్నూల్ జిల్లా : అమ్రాబాద్, పదర, బల్మూర్, మన్ననూర్, కొల్లాపూర్, పెంట్లవెల్లి, తాడూరు, తిమ్మాజిపేట,
జోగులాంబగద్వాల జిల్లా : ఇటిక్యాల, ఎర్రవల్లి, వడ్డేపల్లి, గట్టు, మానోపాడు

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
8008622757